بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 16

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**16 ఏప్రిల్ 2020, 22 షఅబాన్ 1441, హి.ఖ, 16 షహాదత్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَاۤ اِنَّکَ مَنۡ تُدۡخِلِ النَّارَ
فَقَدۡ اَخۡزَیۡتَہٗ ؕ وَمَا لِلظّٰلِمِیۡنَ
مِنۡ اَنۡصَارٍ ○ (آل عمران:193)

" ఓ మా ప్రభువు! నీచే అగ్నిలో పడువాడు నిశ్చయముగా నీ చే అవమానితుడు. దుష్కృతులకు సహాయకు లెవ్వరును ఉండరు."
(ఆలే ఇమ్రాన్: 193).

**రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పెద్ద పెద్ద దుష్టులు వచ్చి ఎందుకు పాశ్చాత్తాపం చెందారు?. అనుచరులలో ఏర్పడినటు వంటి గొప్ప మార్పు, ఆపై అనుసరణకు యోగ్యమైన వారి నడవడిక దుష్టులను సిగ్గుతో తలలు దించుకునేలా చేసింది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### దేవున్ని పొందుటకు ప్రయత్నించు వారు ఎన్నడు వృధా కారు:

ఏ కొడుకైన తన తండ్రికి తలవంపులు తెచ్చినచో అట్టి కొడుకును మీరు ఇష్టపడుదురా?. వేశ్యల వద్దకు వెళ్ళడం, జూదము ఆడడం, మధ్యపానంను సేవించడం లేదా తన తండ్రికి చెడ్డపేరు తెచ్చునట్లుగా నీచమైన పనులు చేయడంను మీరు ఇష్టపడుదురా?. ఇలాంటి పనులు చేయు వారిని ఎవరు ఇష్టపడరని నాకు తెలుసు. కాని ఒక నిర్భాగ్య కుమారుడు ఇలాంటి పనులకు పాల్పడినచో ప్రజలు నోరు మూసుకొని ఉండలేరు. ప్రజలు అతని తండ్రిని అవమానిస్తూ ఇతడు ఫలాన వ్యక్తి కుమారుడు, ఫలాన చెడ్డపనులు చేస్తాడు అని మాట్లాడుకుంటారు. అలా ఆ నిర్భాగ్య కుమారుడే స్వయముగా తన తండ్రి అప్రతిష్టతకు కారకుడవుతాడు. అదే విధముగా ఒక వ్యక్తి ఒక జమాఅత్‌లో ప్రవేశించి, ఆ జమాఅత్ యొక్క గౌరవ మర్యాదలకు విలువన్వికుండా, ఆ జమాఅత్ సిద్ధాంతాలకు భిన్నముగా నడుచుకున్నచో అతడు తప్పక దేవునికి సమాధానము నివ్వలసి ఉంటుంది. ఎందుకనగా అతడు కేవలం తనను తాను నాశనం చేసుకోవడమే గాకుండా ఇతరులకు ఒక అటంకముగా నిలుస్తూ వారిని నీతి మరియు మార్గదర్శనపు మార్గాల నుండి దూరం చేసినవాడగును. కావున మీకు శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు దేవున్ని సహాయ సహకారములను ఆర్జించండి. మీ పూర్తి శక్తిని కూడగట్టుకొని, ధైర్యంతో మీ బలహీనతలను దూరం చేసుకొనుటకు ప్రయత్నించండి. నిస్సహాయ స్థితిలో స్వచ్ఛతతో మరియు నమ్మకంతో దుఆలు చేయండి. ఎందుకనగా భక్తి శ్రద్ధలతో చాపబడిన చేతులు, స్వచ్ఛత నమ్మకంతో యాచించిన చేతులు ఖాళిగా తిరిగిరావు. మేము ఎంతో అనుభవంతో తెల్పుచున్నాము. మా వేలాది దుఆలు ఆమోదించబడ్డాయి, ఆమోదించబడుతున్నాయి.

ఇదొక నమ్మదగిన విషయం. ఎవరైతే తన తోటి మానవుల పట్ల సానుభూతిని కల్గి యుండరో వారు పిసినారులతో సమానం. ఒకవేళ నేను ఒక మార్గములో ప్రయోజనము, శ్రేయస్సును చూసినచో ఆ విషయంను ప్రజలకు తెలియజేయడం నా బాధ్యతయగును. ఆ మార్గమును ఎవరు అనుసరిస్తారు, ఎవరు అనుసరించరు అనే విషయాన్ని పట్టించు కోకూడదు.

ఒకవేళ ఒక వ్యక్తి కూడ సజీవ స్వభావాన్ని కల్గియున్నచో చాలును. ఇక్కడ నేను ఒక విషయాన్ని వివరముగా తెలియజేస్తున్నాను. నేను మీకు తెల్పునట్టి విషయాలు కేవలం పుణ్యార్జితము కొరకు తెలుపడం లేదు. ఇలాంటి ఆలోచన నా స్థాయికి తగినది కాదు. అలా ఎన్నడు ఆలోచించకండి. నేను నా స్వభావంలో తీవ్రమైన భావోద్వేగమును, బాధను కల్గి యున్నాను. ఇంతటి భావోద్వేగం నాలో ఎందుకు ఉన్నదో ఆ కారణం నాకు కూడ తెలియదు. కాని నేను మీకు తెల్పకుండా ఉండలేను అను విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. అందుకే మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా లభించు భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము. మన నుండి దూరముగా ఉన్నవారికి మీ నడవడిక ద్వారా, మీ మాటల ద్వారా ఈ విషయాన్ని నచ్చజెప్పండి. ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను. తద్వారా వ్యతిరేకులు సిగ్గుతో తలలు దించుకోవాలి. ప్రజల హృదయాలు ఒక్కసారిగా ప్రకాశించవలెను. వ్యతిరేకులు దుర్మార్గాన్ని అనుసరిస్తున్నారనే నమ్మకం వారిలో కలగాలి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పెద్ద పెద్ద దుష్టులు వచ్చి ఎందుకు పాశ్చాత్తాపం చెందారు?. అనుచరులలో ఏర్పడినటు వంటి గొప్ప మార్పు, ఆపై అనుసరణకు యోగ్యమైన వారి నడవడిక దుష్టులను సిగ్గుతో తలలు దించుకునేలా చేసింది. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 124-125, ప్రచురణ ఖాదియాన్ 2018).

### హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా మీ ఉత్తరాలను చదివి, మీ కొరకు దుఆలు చేస్తున్నారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిధిలో దుఆల కొరకు ఉత్తరాలు వ్రాయి జమాఅత్ స్త్రీ, పురుషులందరికి తెలియజేయునదేమనగా: అందరి ఉత్తరాలు క్రమం తప్పకుండా హుజూర్ అన్వర్ గారి సన్నిధికి చేరుతున్నాయి. కాని కరోనా వైరస్ వేగంగా వ్యాపిస్తున్నందున ఉత్తరాలకు సమాధానాలు వ్రాయి సభ్యుల సంఖ్యను తగ్గించడం జరిగింది. కావున ఉత్తరాలు వ్రాసిన ప్రతి ఒక్కరి పేరున సమాధానాలు ఇవ్వడం ప్రస్తుతం సాధ్యం కాదు. కాని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా మీ ఉత్తరాలను చదివి, మీ కొరకు దుఆలు చేస్తున్నారు. అల్లాహ్ తాలా దయను, కరుణను కురిపించుగాకా! ఈ వైరస్ నుండి మరియు ఇతర అన్ని రకాల వ్యాధుల నుండి ప్రతి ఒక్కరిని కాపాడుగాకా!. అందరిని తన కన్నుసన్నులతో క్షేమముగా చూడునుగాకా!, అతని ప్రేమ అందరికి లభించును గాకా!. (మునీర్ అహ్మద్ జావేద్, ప్రైవేట్ సెక్రటరి).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**చివరిగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ప్రతి అహ్మదీయుడి ముఖము చాటున అహ్మదియ్యత్ ముఖచిత్రము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ముఖ చిత్రము, ఇస్లాం యొక్క ముఖ చిత్రము దాగి యున్నది.**

**ఈ జల్సాలో పాల్గొను ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించుదరనే నమ్మకాన్ని కల్గించాలి. ఈ మూడు రోజులు మీ హృదయాలలో ప్రాపంచిక ప్రేమ ఉండకూడదు. మీరు కేవలం జల్సా యొక్క లాభాల నుండి ప్రయోజనం పొందుటకే ప్రయత్నించాలి**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ వాగ్దానం, అల్లాహ్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలు ప్రాపంచిక ప్రేమాభిమానాల కంటే ఎక్కువగా లేనిచో మీరు జల్సాలో పాల్గొనడం వ్యర్థమేనని గుర్తుంచుకోండి.**

---

**34వ మలేషియా వార్షిక బహిరంగ సభ 13,14,15 సెప్టెంబర్ 2019 తేదిలలో నిర్వహిస్తున్న సందర్భమును పురస్కరించుకొని సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రత్యేక సందేశము.**

---

**(01 అక్టోబర్ 2019 నాటి అల్ ఫజల్ ఇంటర్నేషనల్ వార పత్రిక సహకారంతో)**

بسم اللہ الرحمٰن الرحیم

نحمدہٗ ونصلی علی رسولہ الکریم وعلی عبدہ المسیح الموعود

خدا کے فضل اور رحم کے ساتھ

ھوالناصر

ప్రియమైన మలేషియా జమాఅత్ సభ్యులందరికి.......

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

మీరు మీ 34వ వార్షిక బహిరంగ సభను 13,14,15 సెప్టెంబర్ 2019వ తేదిలలో నిర్వహిస్తున్నారని తెలిసి నేను ఆనందిస్తున్నాను. అల్లాహ్ ఈ జల్సాను అన్ని విధాలుగా జయప్రదం చేయుగాకా!, జల్సాలో పాల్గొను వారందరు ఆధ్యాత్మిక శుభములను పొందుతూ మంచిలో, సత్కార్యములలో మరియు నిష్టాపరతలో అభివృద్ధి చెందాలని ఈ సందర్భముగా నేను దుఆ చేయుచున్నాను.

నేను జర్మనీ జల్సాలో తెల్పినట్లుగా మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతో వస్సలాం గారితో విధేయతతో కూడిన వాగ్దానం చేసి పొందిన శుభములు, అనుగ్రహాలలో ఈ జల్సా నిర్వాహణ కూడ ఒకటి. ఈ జల్సా మన ఆధ్యాత్మికతను, గుణగణాలను, మేథ శక్తులను మేరుగు పరుచును. పైగా దేవుని సామిప్యతను పొందుటకు ఒక ఉత్తమమైన మార్గముగా నిలుచును.

ఈ జల్సా మన హృదయాలను పవిత్రం చేసుకొనుటకు కూడ సహకరించును. తద్వారా ఇతరుల హక్కులను చెల్లించాలని మనపై ఉన్నటు వంటి బాధ్యతలను నెరవేర్చుటకు మనం అర్హతను సాధించగలము. అంతేగాకా ఏ లక్ష్యము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జల్సాలను నిర్వహించడం జరిగిందో అ లక్ష్యములను నెరవేర్చువారలము కాగలము.

కావున ఈ జల్సాలో పాల్గొను ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించుదరనే నమ్మకాన్ని కల్గించాలి. ఈ మూడు రోజులు మీ హృదయాలలో ప్రాపంచిక ప్రేమ ఉండకూడదు. మీరు కేవలం జల్సా యొక్క లాభాల నుండి ప్రయోజనం పొందుటకే ప్రయత్నించాలి. దైవ స్మరణలో నిమగ్నమైపోవాలి, భక్తిలో లీనమైపోవాలి. తమ ఆధ్యాత్మిక, మానసిక స్థితులను మేరుగు పర్చుకొనుటకు ప్రయత్నించాలి. మీకు ఉన్నటు వంటి పరస్పర బేధాభిప్రాయాలు, ఒకరికి మరొకరితో ఉన్నటువంటి అయిష్టతలు దూరమై ఇష్టతలుగా మారాలి. అనవసర విషయాలను, అప్రయోజన అంశాలను చర్చించడం పూర్తిగా మానుకోవాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ వాగ్దానం, అల్లాహ్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలు ప్రాపంచిక ప్రేమాభిమానాల కంటే ఎక్కువగా లేనిచో, మీ జీవితాలు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మార్గదర్శకాలకు, ఆదేశాలకు అనుగుణముగా లేనిచో మీరు జల్సాలో పాల్గొనడం వ్యర్థమేనని గుర్తుంచుకోండి.

మానవుడు ఒక స్వచ్ఛమైన అభిమానంతో అల్లాహ్‌తాలాతో అనుబంధాన్ని పెంచుకున్నప్పుడు తన నిజమైన సృష్టి కర్తనుఎట్టి పరిస్థితుల్లోను మరిచిపోలేడు. అలాంటప్పుడు అల్లాహ్ తాలా కూడ అతనిని విడిచిపెట్టడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ మన నుండి దీనినే ఆశించారు. మనం ఈ స్థాయికి చేరుకోవాలని మనలో ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి, దుఆలు చేయాలి. మనం అలా చేసినప్పుడే అల్లాహ్ తాలా మనలను గుర్తుంచుకొనును. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అజ్కురుల్లాహ్ యజ్కుర్కుం అనగా మీరు అల్లాహ్‌ను స్మరించండి, అతడు మిమ్ములను గుర్తు చేసుకొనును. ఎవరినైతే అల్లాహ్ గుర్తు చేసుకొనునో వారు అదృష్టవంతులు. వారిపై అతడు తన అనంఖ్యాక అనుగ్రహాలను కురిపిస్తాడు. ఎందుకనగా వారు తమ రోజు వారి పనులలో కూడ అల్లాహ్‌ను మరిచిపోరు. కావున జల్సాలో పాల్గొను అతిథులు, సేవకులు అందరు అల్లాహ్ తాలా సామిప్యతను పొందుటకు అల్లాహ్‌ను అధికముగా గుర్తు చేసుకోవలెను.

మరల నేను మీకు పదే పదే తెల్పునదేమనగా, అల్లాహ్‌ను అధికముగా గుర్తుచేసుకొనండి, నమాజ్‌లు చేయండి, జల్సా కార్యక్రమాలు కొనసాగుచున్న సమయంలో, విరామం లభించిన సమయంలో, రాత్రి వేళలలో అధికముగా దుఆలు చేయండి. ఓ అల్లాహ్! మేము జల్సాలో పాల్గొన్నాము. ఈ జల్సా కేవలం నీ ప్రత్యేక సహకారంతో, నీ అవగాహనతో, నీ సదుద్దేశంతో నిర్వహించ బడుతుంది. కావున మేము ఈ జల్సాలో నీ ప్రీతిని పొందుటకు, నిన్ను అధికముగా గర్తుచేసుకొనుటకు తద్వారా నీ సామిప్యతను పొందుటకు పాల్గొంటున్నాము. ఈ జల్సా ద్వారా అనుగ్రహించనున్న అనుగ్రహాలన్నింటిని మాపై కురిపించుము. నీవు ఆశించిన మేరకు మాలో పవిత్ర మార్పును ఏర్పర్చుము. ఏ లక్ష్యముతో నీవు ఈ ప్రపంచానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన శిష్యుడిని అవతరింపజేసినావో ఆ లక్ష్యమును, మరియు త్రికరణ శుద్ధితో వారి బైఅత్ లక్ష్యమును పూర్తి చేయువారలుగా మమ్ము తీర్చిదిద్దుము అని దుఆలు చేయగలరు.

చివరిగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ప్రతి అహ్మదీయుడి ముఖము చాటున అహ్మదియ్యత్ ముఖ చిత్రము దాగి యున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ముఖ చిత్రము దాగి యున్నది. ఇస్లాం యొక్క ముఖ చిత్రము దాగి యున్నది. కావున వాటన్నింటిని అభిమానిస్తూ వాటిని రక్షించవలసిన బాధ్యత ప్రతి అహ్మదీయుడిపై గలదు.

అల్లాహ్ తాలా మీ అందరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలను అచరించు భాగ్యమును కల్పించుగాకా! దైవానుగ్రహంతో మీ జల్సా విజయవంతమగును గాకా!, బైఅత్ నిబంధనలు పూర్తి చేయు శక్తిని ప్రసాదించుగాకా!

మీరందరు ఖిలాఫతే అహ్మదియ్య పట్ల స్వచ్ఛమైన విధేయతను కనబర్చు వారు అగుదురు గాకా!, అల్లాహ్ తాలా మీ జీవితాలలో స్వచ్ఛమైన మార్పును చేకూర్చును గాకా!, తద్వారా సత్కార్యము, సన్మార్గము, ఇస్లాం మరియు మానవత్వ సేవలలో ముందు అడుగు వేయుదురు గాకా!, మీ అందరిపై అల్లాహ్ తాలా తన అనుగ్రహాన్ని కురిపించుగాకా!

వస్సలాం,
మీ అభిమాన ఖలీఫా.
సంతకం (మిర్జా మస్రూర్ అహ్మద్) .
మసీహ్ మౌవూద్ గారి ఐదవ ఉత్తరాధికారి.

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరుని పేరు హజ్రత్ తల్హా బిన్ ఉబై దుల్లాహ్ రజి. హజ్రత్ తల్హా రజి బనూ తైమీమ్ బిన్ ముర్రహ్ తెగకు చెందిన వారు. వీరి తండ్రిగారి పేరు ఉబైదుల్లాహ్ బిన్ ఉస్మాన్ కాగా, తల్లిపేరు సఅబహ్. వీరి తల్లి గారు హజ్రమీకి చెందిన అబ్దుల్లాహ్ బిన్ ఇమాద్ గారి కుమార్తే మరియు హజ్రత్ అలాఅ బిన్ హజ్రమీ గారి చెల్లెలు. హజ్రత్ తల్హా రజి గారి ఉర్ఫ్ అబూ ముహమ్మద్‌గా ఉండెను. హజ్రత్ అలాఅ బిన్ హజ్రమీ గారి తండ్రిపేరు అబ్దుల్లాహ్ బిన్ ఇమాద్ హజ్రమి. హజ్రత్ అలాల హజర్ మౌత్‌కు చెందినవారు. పైగా వీరు హరబ్ బిన్ ఉమయ్యా తెగవారికి మిత్రపక్షకులు.

హజ్రత్ తల్హా రజి ఉహద్ యుద్ధంతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. హుదేబియా ఒప్పంద సమయంలో కూడ పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గము లభిస్తుందని ఈ భూలోకంలోనే శుభవార్తనిచ్చిన 10 మంది గొప్ప అనుచరులలో వీరు కూడ ఒకరు. అందరి కంటే ముందు ఇస్లాం స్వీకరించిన 8 మందిలో వీరు ఒకరు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిల మధ్య సోదర బాంధవ్యమును ఏర్పాటు చేశారు. మరొక మూడవ కథనము ప్రకారము హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ ఉబై బిన్ కాఅబ్ రజి ల మధ్య సోదర బాంధవ్యమును ఏర్పాటు చేశారు. హజ్రత్ తల్హా రజి మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ అసద్ బిన్ జురార రజి గృహములో ఉండేవారు.

హజ్రత్ తల్హా రజి ఉహద్ రోజున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నారు. వీరు ఆ రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు నిలకడగా ఉన్నవారిలో ఒకరు. పైగా వీరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మరణించుటకు కూడ వెనుకాడమని ప్రతిజ్ఞ చేశారు. మాలిక్ బిన్ జహీర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణాలు వేయగా హజ్రత్ తల్హా రజి తన చేతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు అడ్డుగా పెట్టి రక్షణ కవచంగా నిలిచారు.

హమ్ర ఉల్ అసద్ యుద్ధంనకు ఆలస్యముగా బయలుదేరి హజ్రత్ తల్హా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చేరుకొనెను. ఆ సమయం లో తల్హా నీ ఆయుధమేక్కడ? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ తల్హా రజి ఇక్కడే ఉన్నది అని సమాధానమిస్తూ త్వరగా వెళ్ళి తన ఖడ్గమును తీసుకవచ్చి చూపించారు.

హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి తమ ఒక భూమిని హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ కు 7 లక్షల దిర్హమ్‌లకు అమ్మినారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఆ నగదును పూర్తిగా చెల్లించగా, హజ్రత్ తల్హా రజి ఆ రాత్రి యంతయు తన రాయబారి ద్వారా అర్హులైన వారికి ఆ డబ్బును పంచిపెట్టమని మదీనా వీధులలో తిరుగుతూ గడిపాడు. అంతలోనే ఉదయమైనది. అప్పటి వరకు వారి వద్ద ఆ డబ్బులో నుండి ఒక దిర్హమ్ కూడ మిగలలేదు.

హజ్రత్ తల్హా రజి జమల్ యుద్ధంలో వీరమరణం పొందారు. ఆ విషయంను గూర్చి రాబోవు జుమా ప్రసంగంలో వివరముగా ప్రస్తావించెదను. తద్వారా మన మనస్సులో తలెత్తు ఎన్నో ప్రశ్నలకు అక్కడ మనకు సమాధానం లభించును.

నేను గత జుమాలో తెల్పినట్లుగా నేడు వ్యాపిస్తున్నటు వంటి కరోనా వైరస్ నుండి తప్పకుండా జాగ్రతలు తీసుకోగలరు. మస్జిద్‌లకు వచ్చేటప్పుడు కూడ జాగ్రతలు పాటిస్తూ రాగలరు. కొద్ది పాటి జర్వం ఉన్నప్పటికి, ఏదేని శరీరక బాధ ఉన్నప్పటికి ప్రజలు సమూహాలుగా ఉన్న ప్రాంతాలకు వెళ్ళకూడదు, స్వయముగా మీరే వారి నుండి దూరముండలగరు. ఇతరులను కూడ దరి చేరకుండా జాగ్రతలు తీసుకోగలరు. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని ఇలాంటి విపత్తుల నుండి కాపాడమని ప్రత్యేకించి దుఆలు చేయగలరు.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 **మార్చి** 2020 ( 13 అమాన్ 1399 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరుని పేరు హజ్రత్ తల్హా బిన్ ఉబై దుల్లాహ్ రజి. హజ్రత్ తల్హా రజి బనూ తైమీమ్ బిన్ ముర్రహ్ తెగకు చెందిన వారు. వీరి తండ్రిగారి పేరు ఉబైదుల్లాహ్ బిన్ ఉస్మాన్ కాగా, తల్లిపేరు సఅబహ్. వీరి తల్లి గారు హజ్రమీకి చెందిన అబ్దుల్లాహ్ బిన్ ఇమాద్ గారి కుమార్తే మరియు హజ్రత్ అలాఅ బిన్ హజ్రమీ గారి చెల్లెలు. హజ్రత్ తల్హా రజి గారి ఉర్ఫ్ అబూ ముహమ్మద్‌గా ఉండెను. హజ్రత్ అలాఅ బిన్ హజ్రమీ గారి తండ్రిపేరు అబ్దుల్లాహ్ బిన్ ఇమాద్ హజ్రమి. హజ్రత్ అలాల హజర్ మౌత్‌కు చెందినవారు. పైగా వీరు హరబ్ బిన్ ఉమయ్యా తెగవారికి మిత్రపక్షకులు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా గారిని బహరైన్‌కు అధికారిగా నియమించారు. వీరు తమ తుదిశ్వాస వరకు బహరైన్‌కు అధికారిగానే కొనసాగారు. వీరు హిజ్రి 14వ సం॥లో హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో మృతి చెందారు. వీరి ఒక సోదరుడు ఆమిర్ బిన్ హజ్రమీ బదర్ యుద్ధంలో అవిశ్వాస స్థితిలోనే మృతి చెందెను. వీరి మరొక సోదరుడు అమ్రూ బిన్ హజ్రమీ ముసల్మానుల చేతిలో హతుడైన మొదటి అవిశ్వాసుడు. వీరి సోదరుడి సంపదను ఖుమ్స్ గా ఇస్లాంలోకి మొట్టమొదటి సారిగా తీసుకరావడం జరిగింది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 160, వ మిన్ బని తైమ్‌బిన్ ముర్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 71, అల్ అలాఅ బినిల్ హజ్రమి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008).

హజ్రత్ తల్హా రజిగారి ఏడవ ముందు తరం మర్రహ్ బిన్ కాఅబ్ వద్ద ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వంశ వృక్షంతో కలుస్తుంది. నాలుగవ ముందు తరం హజ్రత్ అబూబకర్ రజి వంశ వృక్షంతో కలుస్తుంది. తల్హా రజి గారి తండ్రి ఇస్లాం కాలంను చూడలేదు. కాని వీరి తల్లి మాత్రం చాలా ఎక్కువ వయస్సును పొంది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి అనుచరురాలులో ఒకరిగా నిలిచు భాగ్యమును పొందారు. ప్రస్థానం కంటే ముందే వీరు విశ్వాసించారు. (సేకరణ: రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 128)

హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి యుద్ధ సంపదలో నుండి కొంత భాగాన్ని ఇచ్చారు. వీరు బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోవడానికి గల కారణమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఖురైష్‌ల వ్యాపార బృందం సిరియా నుండి తిరిగి వస్తున్న సమాచారం అందినది. కావున

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ ప్రాంతానికి బయలు దేరుటకు 10 రోజుల ముందు ఆ వ్యాపార బృందాన్ని గూర్చి పూర్తి సమాచారాన్ని తెలుసుకొనుటకు హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిను పంపారు. వీరు ఇరువురు హౌరాఅ ప్రాంతములో బస చేసి ఆ వ్యాపార బృందం అక్కడి నుండి వెళ్ళువరకు వేచి యున్నారు. హౌరాఅ అనునది ఎర్ర సముద్రపు అంచున ఉన్నటువంటి ఒక ప్రాంతము. ఈ ప్రాంతములో నున్న మార్గం ద్వారనే హిజాజ్ మరియు సిరియాలకు బృందాలు ప్రయాణిస్తుంటాయి. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ సయీద్ రజిలు తిరిగి వచ్చి సమాచారం అందించుటకు ముందే ఆ బృంద సమాచారం తెలిసినది. కావున హుజూర్ (స) అనుచరులతో సమావేశం జరిపి ఖురైష్‌ల వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికి బయలు దేరారు. కాని ఆ వ్యాపార బృందం మరొక మార్గము ద్వారా అనగా సముద్రతీరపు మార్గం ద్వారా వేగంగా మక్కాకు చేరుకుంది. ఈ విషయం గతంలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఆ వ్యాపార బృంద సభ్యులు తమను వెంబడించు వారి నుండి తప్పించుకొనుటకు రాత్రింభవళు ్ళ ప్రయాణం చేసేవారు. ఈ బృందం అవిశ్వాసులది. మక్కా వారిది. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజిమరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిలు ఆ వ్యాపార బృందంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయుటకు మదీనాకు బయలుదేరారు. కాని, హుజూర్ (స) బదర్ యుద్ధానికి బయలు దేరిన విషయం వారికి తెలియదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో ఖురైష్‌లతో యుద్ధం ప్రారంభించిన రోజున వీరు మదీనాకు చేరుకున్నారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందించడం కొరకు వీరు బదర్ ప్రాంతానికి బయలు దేరగా, అప్పటికే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం ముగించుకొని తిరిగి మదీనాకు వచ్చుచుండిరి. ఈ క్రమంలోనే మార్గ మధ్యలో తర్బాన్ ప్రాంతములో పరస్పరం కలుసుకొనిరి. తర్బాన్ కూడ మదీనా నుండి 19 మైళ్ళ దూరంలో ఉన్నటువంటి ఒక లోయ ప్రాంతము. అక్కడ అనేకమైన తీయటి నీటి బావులు గలవు. బదర్ యుద్ధానికి వెళ్ళుచున్న సమయంలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇక్కడే బస చేశారు. హజ్రత్ తల్హా రజి మరిము హజ్రత్ సయీద్ రజిలు బదర్ యుద్ధములో పాల్గొనలేక పోయినప్పటికి ముందుగా తెల్పినట్లుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి బదర్ యుద్ధ సంపద నుండి భాగాన్ని ఇచ్చారు. అలా వారు కూడ బదర్ వీరులుగా గుర్తించబడ్డారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట162, తల్హా బిన్ ఉబైదుల్లాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(సీరతున్నబవియ్యత్ ఫి జూఅల్ ఖుర్‌ఆన్ వ సున్నత్ సంపుటి 2, పుట 123, ప్రచురణ దారుల్ ఖలమ్ దమిష్క్) (ఫ్రాహింగ్ సీరత్ ఎరచయిత సయ్యద్ ఫజులుర్రహ్మాన్ పుట 75, జాదిర్ అకాడమి పబ్లికేషన్ కరాచి 2003)

హజ్రత్ తల్హా రజి ఉహద్ యుద్ధంతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. హుదేబియా ఒప్పంద సమయంలో కూడ పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గము లభిస్తుందని ఈ భూలోకంలోనే శుభవార్తనిచ్చిన 10 మంది గొప్ప అనుచరులలో వీరు కూడ ఒకరు. అందరి కంటే ముందు ఇస్లాం స్వీకరించిన 8 మందిలో వీరు ఒకరు. హజ్రత్ అబూబకర్ రజి ద్వారా ఇస్లాం స్వీకరించబడిన మొదటి 5గురు వ్యక్తులలో వీరు కూడ ఒకరు. హజ్రత్ ఉమర్ రజి ఏర్పాటు చేసిన సలహాల సంఘ కమిటి ఆరుగురు సభ్యులలో వీరు ఒకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మరణ సమయంలో సంతృప్తిని వ్యక్తపర్చిన అనుచరులలో వీరు కూడ గలరు. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుల్ అస్‌హాబ్ సంపుటి 2, పుట 317, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (అల్ అసాబ సంపుటి 3, పుట 430, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

యజీద్ బిన్ రోమాన్ ఇలా ఉల్లేఖించారు. ఒకసారి హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఇరువురు కలసి హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి ను అనుసరిస్తూ వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇరువురికి ఇస్లాం సందేశంను గూర్చి తెలియపర్చారు. వారి ఇరివురికి పవిత్ర ఖుర్‌ఆన్ చదివి వినిపించారు. వారికి ఇస్లాం నైతిక హక్కులను గూర్చి తెలియజేశారు. వారి ఇరువురితో అల్లాహ్ తాలా నుండి లభించు భాగ్యములను గూర్చి వాగ్దానం చేశారు. అప్పుడు ఆ ఇరువురు అనగా హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ తల్హా రజి ఇరువురు ఇస్లాంను స్వీకరించారు. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను బలపర్చారు. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా తెలిపారు. ఓ రసూలుల్లాహ్! నేను కొన్ని రోజుల క్రితమే సిరియాకు వెళ్ళి వచ్చాను. నేను తిరిగి వస్తుండగా మఅన్ ప్రాంతములో ఇది మౌతా అనే ప్రాంతానికి ముందు ఉన్నటువంటి ప్రాంతము. మౌతా యుద్ధానికి బయలు దేరిన ముస్లిం సైన్యానికి ఈ ప్రాంతానికి చేరుకున్నాకే రెండు లక్షల రోమియన్‌ల సైన్యం ముసల్మానులతో పోరాడుటకు సిద్ధముగా ఉన్నదనే విషయం తెలిసింది. అప్పుడు ముసల్మానులు ఈ మఅన్ ప్రాంతంలోనే రెండు రోజులు బస చేశారు. మొత్తానికి వారిట్లు తెల్పిరి. నేను మఅన్ మరియు జర్కా ప్రాంతాల నుండి వస్తుండగా, జర్కా కూడ మఅన్ సమీపంలోని ఒక ప్రాంతం పేరు. మేము అక్కడ బస చేశాము. అక్కడ మేము నిద్రిస్తుండగా ఓ నిద్రపోవుచున్న వ్యక్తులారా! మేల్కొనండి. మక్కాలో అహ్మద్ అనే వ్యక్తి అవతరించాడు అని ఎవరో ఒకరు గట్టిగా ప్రకటిస్తుండగా విన్నాము. ఆ తరువాత మేము అక్కడి నుండి మక్కాకు చేరుకోగా మీ గురించి విన్నాము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 40, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) (ఫరహంగ్ సీరత్ రచయిత సయ్యద్ ఫజులుర్రహ్మాన్ పుట 279, జవార్ అకాడమి పబ్లికేషన్ కరాచి 2003)(ముఅజిముల్ బల్‌దాన్ సంపుటి 3, పుట 173, అజ్జర్కల్ మక్తబతల్ అసరియ్యతు బెహ్‌రూత్ 2014)

హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. నేను బుస్రా అనే నగరపు విధులలో నేనున్నాను. (ఇది సిరియాలోనే ప్రసిద్ధి గాంచిన నగరం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పిన్నానతో వ్యాపార నిమిత్తం సిరియాకు వచ్చినప్పుడు ఈ ప్రాంతములోనే బస చేసేవారు.) మొత్తానికి వారిట్లు తెల్పిరి. నేను అక్కడి వీధులలో ఉండగా అక్కడి ఒక యూద పండితుడు తమ సౌమఅలో అనగా యూదుల ప్రార్థన మందిరంలో ప్రయాణికులలో మక్కాకు చెందినవారు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించెను. అందుకు నేనున్నాను అని సమాధానమిచ్చాను. అప్పుడు అతడు అహ్మద్ (స) అవతరించాడా? అని అడిగాడు. అహ్మద్ (స) ఎవరు ?అని నేను అతడిని మరల ప్రశ్నించాను. అందుకు అతడు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముతల్లిబ్ కుమారుడు, ఈ మాసంలోనే అతడు అవతరించును, వారే అంతిమ ప్రవక్త అని, వారు మక్కాలో అవతరించెదరని, వారు ఖర్జూరపు తోటలు, బంజర్ నేలలు, సుందరమైన, అలికిడి గల ప్రాంతము వైపు వారు ప్రస్థానం చేయుదురని, మీరు వారిని వదిలి పెట్టకూడదని సమాధానమిచ్చెను. హజ్రత్ తల్హా రజి మరల ఇలా తెలిపారు. అతడు చెప్పిన విషయాలన్ని నా మనస్సులో పాతుక పోయాయి. నేను వేగంగా తిరుగు ప్రయాణం చేపట్టి మక్కాకు చేరుకున్నాను. ఏదైన క్రొత్త విషయం చోటు చేసుకుందా? అని అడిగి తెలుసుకోగా, అప్పుడు ప్రజలు ఆఁ ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ అమీన్ గారు ప్రవక్తుత్వ వాగ్దానం చేశారని, మక్కా వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమీన్ అని పిలుచుకునేవారు. మరియు ఇబ్నే ఉబై ఖహాఫా గారు ఇది హజ్రత్ అబూబకర్ రజి గారి ఉర్ఫ్. వారిని అనుసరిస్తున్నారని తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే నేను బయలు దేరి హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకున్నాను. మీరు ఫలాన వారిని అనుసరిస్తున్నారా? అని ప్రశ్నించగా, అవునని సమాధానమిస్తూ, నీవు కూడ వారి వద్దకు వెళ్ళి వారిని అనుసరించుము. ఎందుకనగా వారు సత్యం వైపు ఆహ్వానిస్తున్నారు అని తెలిపారు. హజ్రత్ తల్హా రజి హజ్రత్ అబూబకర్ రజి కు ఆ యూద పండితుడి మాటలను వినిపించాడు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ తల్హా రజిను వెంట

బెట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు బయలు దేరి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొన్నారు. అలా హజ్రత్ తల్హా రజి ఇస్లాంను స్వీకరించారు. ఆ యూద పండితుడు చెప్పిన విషయాలన్నింటిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపట్ల హర్షంను వ్యక్త పరిచారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 161, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

తబ్ఖాతుల్ కుబ్రా కూడ ఒక చారిత్రాత్మక పుస్తకము. అందులో ఈ విధముగా గలదు. హజ్రత్ తల్హా రజి ఇస్లాం స్వీకరించినప్పుడు నౌఫిల్ బిన్ ఖువైలద్ బిన్ అద్‌వియా తల్హా రజిను మరియు హజ్రత్ అబూబకర్ రజిను ఒక త్రాడుతో కట్టివేశారు. అందుకోసమే వారిని మరియు హజ్రత్ అబూబకర్ రజిను ఖరీనైన్ అనగా ఇద్దరు సామిప్యులని పిలువబడేవారు. నౌఫిల్ ఖురైష్‌లో తన కఠినత్వం వలన ప్రసిద్ధి చెందెను. హజ్రత్ తల్హాను బంధించిన వారిలో వారి సోదరుడు అనగా హజ్రత్ తల్హా సోదరుడు ఉస్మాన్ బిన్ ఉబైదుల్లాహ్ కూడ ఉన్నాడు. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వెళ్ళకూడదని, ఇస్లాంను వదిలి పెట్టాలని వారిని బంధించారు. ఇమామం బెహుఖి ఇలా వ్రాసారు: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్ ! అద్‌వియా దుష్టత్వము నుండి వీరిని కాపాడుము అని దుఆ చేశారు. (సేకరణ: రోషన్ సితారే రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 129-130)

హజ్రత్ మసూద్ బిన్ ఖరాష్ గారు ఇలా ఉల్లేఖించారు. ఒకరోజు నేను సఫా మరియు మర్వా మధ్యలో తిరుగుచుండగా అక్కడ అనేక మంది ఒక యువకుడిని అనుసరించడను నేను చూశాను. వారి చేతులు వారి మెడకు కట్టివేయబడినవి. వీరు ఎవరని నేను ప్రశ్నించగా వీరు తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి మార్గభ్రష్టుడైనాడని. కావున వారి తల్లి సఅబ వారి వెనుక కోపంతో రగిలిపోతూ, వారిని దూషిస్తూ వారి వెనుక వెళ్ళుచున్నదని సమాధాన మిచ్చారు. (తారీఖుల్ సఘీర్ ఇమాం బుఖారి రహ్మ సంపుటి 1, పుట 113, దారుల్ మఅరుఫ బెహ్రూత్)

అబ్దుల్లాహ్ బిన్ సఅద్ తన తండ్రి ద్వారా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వైపు ప్రస్థానం చేయుచూ హిజాజ్‌కు సమీపంలో ఉన్నటువంటి లేదా మదీనాకు చెందిన లోయలలోని ఒక లోయ అయినా ఖరార్ అనే లోయ వరకు చేరుకున్నప్పుడు ఉదయం వేళ సిరియా నుండి వ్యాపార బృందంతో వస్తున్నటువంటి హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి హుజూర్ (స)ను కలిసారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరియు హజ్రత్ అబూబకర్ రజిలకు సిరియా వస్త్రములను ధరించుటకు సమర్పించారు. చాలా రోజుల నుండి మదీనా వాసులు ఎదురు చూస్తున్నారనే విషయాన్ని కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వేగంగా ప్రయాణించడం ప్రారంభించారు. హజ్రత్ తల్హా రజి మక్కా చేరుకున్నారు. అక్కడ వారు తమ పనులను ముగించుకొని హజ్రత్ అబూబకర్ రజి కుటుంబీకులను తమ వెంట తీసుకొని మదీనాకు చేరుకొన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 161, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 400, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు మక్కాలో ఇస్లాం స్వీకరించినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుటకు ముందే వీరి మధ్యలో సోదర బాంధవ్యమును ఏర్పాటు చేశారు. ముసల్మానులు ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా రజిమరియు హజ్రత్ అబూ అయ్యూబ్ రజిల మధ్య సోదర బాంధవ్యమును ఏర్పాటు చేశారు.

మరొక కథనము ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిల మధ్య సోదర బాంధవ్యమును ఏర్పాటు చేశారు. మరొక మూడవ కథనము ప్రకారము హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ ఉబై బిన్ కాఅబ్ రజి ల మధ్య సోదర బాంధవ్యమును ఏర్పాటు చేశారు. హజ్రత్ తల్హా రజి మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ అసద్ బిన్ జురారా రజి గృహములో ఉండేవారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 85, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 162, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైష్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ తల్హా రజి చేసిన ఆర్థిక త్యాగాల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని సంపన్నుడిగా కొనియాడారు. చాలా సంపన్నులు. అందుకే జి ఖర్ద్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చెలిమ ప్రక్క నుండి వెళ్ళిరి. ఆ చెలిమ గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకోగా దాని పేరు బిసాన్ అని అది ఉప్పు నీటి చెలిమ అని తెలిసింది. అందుకు హుజూర్ (స) కాదు, దీనిని నుఅమాన్ అని పిలువండి, ఇది తీయని స్వచ్ఛమైన మంచినీటి చెలిమగా మారుతుంది అని తెలిపారు. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఆ చెలిమను కొనుగోలు చేసి దానిని అంకితం చేశారు. ఆ చెలిమ నీరు తీయగా మారింది. హజ్రత్ తల్హా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఆ చెలిమను కొనుగోలు చేసి, అంకితం చేసిన విషయాన్ని తెలుపగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విషయాన్ని తెలుసుకొని తల్హా !నీవు చాలా సంపన్నుడవు అని కొనియాడిరి. ఆపై తల్హా ఫయాజ్ అనే పేరుతో వారు పిలువబడ్డారు.

మూసా బిన్ తల్హా తన తండ్రి తల్హా రజి ద్వారా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధ రోజున హజ్రత్ తల్హా పేరు తల్హతుల్‌ఖైర్ అని నామకరణం చేశారు. తబూక్ మరియు జీ ఖర్ద్ యుద్ధ సమయంలో తల్హతుల్ ఫయాజ్ అని నామకరణం చేశారు. హునైన్ యుద్ధ సమయంలో తల్హా అల్ జూద్ అని నామకరణం చేశారు. వీటి అర్థాలు కూడ సంపన్నుడు, దాన గుణం గలవాడని గలదు. (సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 478, బాబ్ యజ్కురు ఫి సిఫతు సల్లల్లాహు అలైహి వసల్లం అల్ బాతినతు... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 85 తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైషి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

సాయిబ్ బిన్ యజీద్ ఇలా ఉల్లేఖించారు. ప్రయాణంలో మరియు బస చేయుటలో నేను హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజికు తోడుగా ఉండే వాడిని. సాధారణముగా డబ్బులు, వస్త్రములు, వంట సరుకుల పంపిణి విషయంలో వారిని మించిన దానగుణం గల మరొకరిని నేను చూడలేదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 167, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున తమ

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ అశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

అనుచరులకు చెందిన ఒక బృందంతో అవసరం వచ్చినచో మరణించుటకు కూడ వెనుకాడమని బైఅత్ తీసుకొన్నారు. ఒక సందర్భములో ముసల్మానులు ఓటమి దశలో ఉన్నప్పుడు వారు నిలకడగా ఉండి పోరాడసాగిరి. వారు తమ ప్రాణాలను అడ్డు పెట్టి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడు కోసాగారు. ఆ ప్రయత్నంలో చివరికి వారిలో కొందరు వీరమరణం పొందారు. బైఅత్ చేసిన వారిలో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ సుహైల్ బిన్ హనీఫ్ రజి మరియు హజ్రత్ అబూ దుజాన రజి మొ॥వారు గలరు. (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ సంపుటి 3, పుట 431, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).

హజ్రత్ తల్హా రజి ఉహద్ రోజున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నారు. వీరు ఆ రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు నిలకడగా ఉన్నవారిలో ఒకరు. పైగా వీరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మరణించుటకు కూడ వెనుకాడమని ప్రతిజ్ఞ చేశారు. మాలిక్ బిన్ జహీర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణాలు వేయగా హజ్రత్ తల్హా రజి తన చేతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు అడ్డుగా పెట్టి రక్షణ కవచంగా నిలిచారు. ఆ బాణము వారి చిటకన వ్రేలుకు తగలగా అది పనికి రాకుండా పోయింది. మొదటి సారి వారికి బాణము తగలగానే వారి నోటి నుండి బాధతో కూడి సీ అనే శబ్దం వెలువడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఒకవేళ వారు బిస్మిల్లాహ్ అని పలికినచో వారు అందరు చూస్తుండగా స్వర్గములోకి ప్రవేశించేవారు. మొత్తానికి చారిత్రత్మాక ఒక పుస్తకములో ఆ రోజును గూర్చి ఈ విధముగా లిఖించబడింది. ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ తల్హా రజిను ఒక అవిశ్వాసుడు రెండు సార్లు గాయపరిచాడు. మొదటి సారి వారు అతని సమీపంనకు వెళ్ళుచున్నప్పుడు, రెండవ సారి వారు అతని నుండి ప్రక్కకు జరుగుచున్నప్పుడు. ఫలితముగా చాలా రక్తం కారిపోయినది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 162-163, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైష్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఈ ఘటనను గూర్చిన వివరణలనఱు సీరత్ హల్బియాలోని మరొక కథనములో ఖైస్ బిన్ అబూ హాజిమ్ రజి ఇలా ఉల్లేఖించారు. నేను ఉహద్ రోజున హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి గారి చేతిని చూశాను. ఆ చేయి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను బాణాల నుండి కాపాడుతూ గాయాలకు గురైనది. మరొక కథనము ప్రకారం ఆ చేతికి భర్చీ తగిలింది. ఫలితముగా ఎంతగా రక్తం కారిపోయిందనగా వారు బలహీనత వలన స్పృహ కోల్పోయి క్రిందపడ్డారు. హజ్రత్ అబూబకర్ రజి వారి ముఖముపై నీళ్ళు చల్లి వారిని మేల్కొలిపారు. వారు స్పృహ నుండి బయటికి రావడంతోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వారు క్షేమముగానే ఉన్నారని, వారే నన్ను నీ వద్దకు పంపారని సమాధానమిచ్చారు. అందుకు హజ్రత్ తల్హా రజి అల్ హందులిల్లాహి కుల్లు ముసీబతిన్ బదహు జలలుహు అనగా సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును. ప్రతి కష్టము హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత చిన్నదిగా మారును అని పలికారు. (సీరత్ హల్బియా, సంపుటి 2, పుట 324, ఘజ్వా ఉహద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

ఈ యుద్ధమును గూర్చిన మరొక ఘటనకు చెందిన కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ జుబైర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో రెండు రక్షణ కవచాలను ధరించారు. హుజూర్ (స) ఉహద్ యుద్ధంలో ఒక ఎత్తైయినా ప్రాంతాన్ని ఎక్కుటకు ప్రయత్నించారు, కాని కవచములు బరువుగా ఉండడం వలన, తల మరియు ముఖమునకు తగిలిన గాయాల వలన కారుచున్న రక్తం వలన ఆ ఎత్తైన ప్రాంతాన్ని ఎక్కలేక పోయారు.(ఈ ఘటణ హుజూర్ (స) గాయపడిన తరువాత ఘటణ.) రక్తం ఎక్కువగా కారిపోవడం వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బలహీనులైపోయారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా రజిను క్రింద కూర్చోబెట్టి వారిపై కాళు పెట్టి ఆ ప్రాంతాన్ని ఎక్కగలిగారు. హజ్రత్ జుబైర్ రజి ఇలా తెలిపారు. తల్హా రజి తన కోసం స్వర్గాన్ని అనివార్యము చేసుకున్నాడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పలుకుచుండగా నేను విన్నాను. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 85, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైషి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (సీరత్ హల్బియతు సంపుటి 2, పుట 321, ఘజ్వ ఉహద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

మరొక కథనములో ఈవిధముగా గలదు. హజ్రత్ తల్హా రజి గారి ఒక కాలు కొంచం చిన్నదిగా ఉండేది. దాని వలన వారు సరిగా నడవలేక పోయారు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పైకి లేపుచున్న సమయంలో తన తడబడు అడుగుల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి బాధ కలుగ కూడదని చాలా జాగ్రతగా, సరిగా నడుచుటకు ప్రయత్నించారు. ఆ తరువాత శాశ్వితముగా వారి కుంటితనం పోయినది. (సీరత్ హల్బియతు సంపుటి 2, పుట 322, ఘజ్వ ఉహద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

హజ్రత్ తల్హా రజి గారి కుమార్తేలు ఆయిషా మరియు ఉమ్మే ఇస్‌హాఖ్ ఇరువురు ఇలా ఉల్లేఖించారు. ఉహద్ యుద్ధ సమయంలో మా తండ్రి గారికి 24 గాయాలు అయినాయి. వాటిలో అత్యంత ఎక్కువగా ఏర్పడిన గాయాలు తలకు తగిలిన గాయం మరియు వారి కాళ్ళలోని ఒక నరం తెగిపోవడం వలన ఏర్పడిన గాయం. వ్రేలు నుజ్జునుజ్జు అయింది. శరీరంపై ఇతర అనేక గాయాలు ఏర్పడ్డాయి. వాటి వలన వారు స్పృహ తప్పిపడిపోయారు. ఆ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం గారి రెండు దంతాలు విరిగిపోయాయి. వారి (స)ముఖము కూడ గాయపడింది. హుజూర్ (స) గారు కూడ స్పృహ కోల్పోయారు. హజ్రత్ తల్హా రజి హుజూర్‌ను ఎత్తిపట్టుకొని వెనుకకు అడుగులు వేస్తూ వెంబడిస్తున్న అవిశ్వాసులను ఎదుర్కొనుచు చివరికి ఒక గుహ వరకు చేరుకొన్నారు. ఒక బండరాయి ప్రక్కకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూర్చోబెట్టిరి. ఇది తబ్ఖాతుల్ కుబ్రా లో ఉన్నటు వంటి కథనము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 163, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైషి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

ఉహద్ యుద్ధములో ఖాలిద్ బిన్ వలీద్ ముసల్మానులపై అకస్మాత్తుగా దాడి చేసినప్పుడు ముసల్మానులు ఆ దాడిని తట్టుకోలేక చెల్లాచెదురైనారు. ఆ దృశ్యాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు అనేక కథనాలను ఆధారం చేసుకొని ఇలా వివరణాత్మకముగా తెలిపారు. ఇంతకు ముందు చెప్పిన విషయాలతో పాటు మరి కొంత మేరకు వివరణాత్మకముగా గలదు. ఆ దృశ్యం హజ్రత్ తల్హా రజి నిలకడను, వారి త్యాగ స్ఫూర్తిని గూర్చి ఒక విచిత్రమైన దృశ్యాన్ని చూపిస్తుంది. గతంలో కూడ ఈ కథనాల ద్వారనే

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

వాటిని అంచన వేసుకోవడం జరిగింది. కాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తెల్పిన వివరణ చాలా ఆసక్తి కరముగా ఉన్నది. వారిట్లు తెల్పినారు.

" కొందరు అనుచరులు పరుగెత్తుకుంటూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు గుమికూడారు. ఆ అనుచరులు అధికముగా చూసినచో 30 మంది వరకు ఉండవచ్చును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి యుద్ధం చేయుచున్న ప్రాంతములోనే అవిశ్వాసులు బలముగా దాడి చేయసాగారు. ఒకరి తరువాత మరొక అనుచరుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుటకు ప్రయత్నిస్తూ తమ ప్రాణాలను వీడిచి పెట్టసాగిరి. ఖడ్గముతో దాడి చేయువారు ఒకవైపు ఉండగా మరొకవైపు ఉన్నటువంటి ఎత్తైన ప్రాంతము నుండి చాలా వేగంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణాలు విసరడం ప్రారంభించారు. శత్రువులు నిరంతరాయంగా బాణాలు విసురుతున్న సమయంలో మక్కా ఖురైష్‌లకు చెంది మక్కా నుండి ప్రస్థానం చేసిన వారిలో పరిగణించబడుచున్న తల్హా రజి శత్రువులందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపైనే బాణాలు విసురుతున్నారని గ్రహించి తమ చేతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు అడ్డుగా పెట్టారు. ఒక బాణము తరువాత మరొక బాణము పడుతున్నప్పుడు తమ చేతిని అడ్డుపెట్టారు కాని విధేయత, అభిమానం గల అనుచరులు తమ చేతులను ఏ మాత్రం కదలించలేదు. అలాగే బాణాలు పడుతూనే ఉన్నాయి. చివరికి తల్హా రజి చేయి గాయాలతో నుజ్జునుజ్జు అయిపోయింది. కేవలం ఒక చెయ్యి మాత్రమే పని చేయగల్గుతుంది. కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత ఇస్లాం యొక్క నాలుగవ ఖలీఫా గారి కాలంలో ముసల్మానులు పరస్పరం యుద్ధాలు చేసుకున్నప్పుడు ఎవరో శత్రువు తల్హా రజిను అవమానించడం కోసం మొండిచేయివాడా అని అన్నాడు. అందుకు సమాధానముగా మరొక అనుచరుడు నిజమే మొండి చేయివాడే, కాని ఎంతటి అదృష్టవంతమైన మొండిచేయి అది. నీకు తెలుసా ? అని ప్రశ్నించెను. తల్హా రజి యొక్క ఈ చేయి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును కాపాడు సమయంలో మొండిచేయిగా మారింది అని తెలిపెను. ఉహద్ యుద్ధం తరువాత ఒక అనుచరుడు తల్హా రజిను బాణము నీకు తగిలినప్పుడు నీకు నొప్పికలుగలేదా? అని ప్రశ్నించగా, నొప్పి కలిగేది, నోట్లో నుండి బాధకూడ వెలువడేది. కాని నేను ఆ బాధను బయటికి రానివ్వలేదు. ఎందుకనగా ఒక వేళ నేను బాధను బహిర్గతం చేసినచో నా చేయి కదిలి ఎక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బాణము తగులుతుందో అని భయపడేవాడిని అని సమాధానమిచ్చారు. " (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 250)

హమ్రా ఉల్ అసద్ యుద్ధంనకు ఆలస్యముగా బయలుదేరి హజ్రత్ తల్హా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చేరుకొనెను. ఆ సమయంలో తల్హా నీ ఆయుధమేక్కడ? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ తల్హా రజి ఇక్కడే ఉన్నది అని సమాధానమిస్తూ త్వరగా వెళ్ళి తన ఖడ్గమును తీసుకవచ్చి చూపించారు. అప్పటికే తల్హా రజి చాతిపై ఉహద్‌కు చెందిన 9 గాయాలు ఇంకా అలాగే తగ్గకుండా ఉన్నాయి. వారి శరీరంపై మొత్తం 70కి పైగా గాయాలు గలవు. హజ్రత్ తల్హా రజి ఇలా తెలిపేవారు. నేను నా గాయాల కంటే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గాయాల విషయంలోనే అధికముగా చింతించే వాడిని. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చి నీవు శత్రువులను ఎక్కడ చూశావు? అని ప్రశ్నించారు. అందుకు నేను నష్టి ప్రాంతములో చూశానని సమాధానమిచ్చాను. అప్పుడు హుజూర్ (స) వారు అనగా ఖురైష్‌లు అక్కడే ఉంటారని నేను కూడ భావించానని, కావున ఇకపై వారికి ఇలాంటి అవకాశమును ఎన్నడు ఇవ్వకూడదని తెల్పిరి. అలా చివరికి అల్లాహ్ తాలా మాకు మక్కాపై కూడ విజయాన్ని ప్రసాదించాడు. (సీరత్ హల్బియా సంపుటి 2, పుట 350 -351, ఘజ్వయే ఉహద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

తబూక్ యుద్ధ సమయంలో కొందరు దాంబికులు సువైలం అనే యూదుడి ఇంట్లో ఉన్న విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసింది. ఆ యూదుడి ఇల్లు జాసూమ్ అనే ప్రాంతములో గలదు. జాసూమ్‌ను బియిరే జాసిమ్ అని కూడ పిలుస్తారు. ఇది సిరియా వైపు గల రాతిజ్ ప్రాంతానికి సమీపంలో ఉన్నటువంటి అబూ హైషమ్ బిన్ తైహాన్ బావి. ఈ బావి నీరు ఎంతో తియ్యాగా ఉండేది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బావిలోని నీరును త్రాగారు. మొత్తానికి దాంబికులు అతడి ఇంట్లో సమావేశమైయ్యారు. ఆ దాంబికులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ముసల్మానులు తబూక్ యుద్ధానికి వెళ్ళకుండా ప్రజలను ఆపుచున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హా రజి ఆధ్వర్యంలో కొంత మంది అనుచరులను అతని ఇంటికి పంపి సువైలం ఇంటికి నిప్పు అంటించమని ఆదేశించారు. హజ్రత్ తల్హా రజి ఆదే విధముగా నిప్పు అంటించారు. జహాక్ బిన్ ఖలీఫా ఇంటి వెనుక బాగం నుండి తప్పించుకొని పారిపోసాగాడు. ఆ సమయంలో అతని కాలు విరిగిపోయింది. అతని మిత్రులు తప్పించుకొని పారిపోయారు. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ సంపుటి 2, పుట 517, ఘజ్వాయే తబూక్ తహరీక్ బైఅత్ సువైలం షిర్కతు మక్తబతు వ మత్బఅతు ముస్తఫా అల్ బాబి మిసర్ 1955) ( ఫర్‌హంగ్ సీరద్ రచయిత సయ్యద్ ఫజలుర్రహ్మాన్ పుట 84, జావిర్ అకాడమి, పబ్లికేషన్ కరాచి 2003).

హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు. తల్హా రజి మరియు జుబైర్ రజి స్వర్గములో నా ఇద్దరు పొరుగు వారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపుచుండగా నేను నా చెవులారా విన్నాను. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 86, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైషి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

తబూక్ యుద్ధంలో పాల్గొనని వారిలో హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజి కూడ ఒకరు. వారిని బహిష్కరించడం జరిగింది. 40 రోజుల తరువాత అల్లాహ్ తాలా వారి ప్రాయశ్చిత్తమును స్వీకరించి, వారిని క్షమించినట్లు ప్రకటించాడు. తరువాత వీరు మస్జిద్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొనుటకు వెళ్ళిరి. హజ్రత్ తల్హా రజి ముందుకు వచ్చి హజ్రత్ కాఅబ్‌తో కరచాలనం చేశారు. వారికి అభినందనలు తెలిపారు. హజ్రత్ తల్హా రజి కాకుండా మరే అనుచరుడు కూడ భేటిలో నుండి లేచి నిలబడలేదు. హజ్రత్ తల్హా రజి యొక్క ఈ ఉపకారమును నేను ఎన్నడు మరిచిపోను అని హజ్రత్ కాఅబ్ రజి తెలిపేవారు. (సేకరణ: రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ సంపుటి 2, పుట 145)

హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇలా ఉల్లేఖించారు. 9 మంది స్వర్గానికి ఖచ్చితముగా వెళ్ళుతారని నేను సాక్ష్యమివ్వగలను. ఒకవేళ నేను 10వ వ్యక్తి విషయంలో ఇదే విధముగా సాక్ష్యమిచ్చిచో నేను పాపాత్ముడను కాజాలను. ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించగా, వారిట్లు సమాధానమిచ్చారు. మేము


| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హిర పర్వతంపై ఉండగా అది కదలడం ప్రారంభించెను. అప్పుడు హుజూర్ (స) ఓ హిరా! కదలకుము. నిశ్చయముగా నీపై ఒక ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఒక అమరుడు కాకుండా మరెవరు లేరు అని తెలిపెను. వారు ఎవరని ప్రశ్నించగా హజ్రత్ సయీద్ రజి ఇలా తెలిపెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్ రజి, అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి, సఅద్ రజి మరియు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి లు. వీరు 9 మందే కదా మరి 10వ వ్యక్తి ఎవరు అని ప్రశ్నించగా, వారు కొద్ది సేపు ఆలోచించి అతడు మరెవరో కాదు నేనే అని హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి సమాధానమిచ్చెను. (తిర్మిజి అబువాబుల్ మనాకిబ్ బాబ్ మనాకిబ్ అబిల్ అఅవరు ఇస్మఉ సయీద్ బిన్ జైద్ హదీస్ 3757).

హజ్రత్ సయీద్ బిన్ జుబైర్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజియల్లాహ్ అన్హులది ఎలాంటి స్థానమనగా, వీరు యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు పోరాడుతుంటారు. నమాజ్‌లో హుజూర్ (స) వెనకాల నిలబడుతారు. ( ఉసదుల్‌ఘాబా పి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 478, సయీద్ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2003)

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీలో ఎవరైన నడుస్తూ వచ్చునట్టి అమరుడిని చూడదలచినచో వారు తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ను చూడవచ్చును.

హజ్రత్ మూసా బిన్ తల్హా రజి మరియు హజ్రత్ ఈసా బిన్ తల్హా రజి తమ తండ్రి గారైన హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ద్వారా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఇలా అనేవారు. ఒక గ్రామీణ వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని మన్ ఖజా నహ్‌బహు అని అని ప్రశ్నించెను. అనగా తమ ప్రమాణంను పూర్తి చేసుకున్న వారు ఎవరు?. ఆ గ్రామీణ వ్యక్తి హుజూర్ (స)ను ప్రశ్నించగా, వారు ఎలాంటి సమాధానమును ఇవ్వలేదు. మరల అతడు అదే ప్రశ్నను అడుగెను. అయినా కూడ హుజూర్ (స) ఎలాంటి సమాధానము ఇవ్వలేదు. అతడు మరల ప్రశ్నించెను. అయినా కూడ హుజూర్ (స) ఎలాంటి సమాధానమును మూడవ సారికూడ ఇవ్వలేదు. మరల వారు అనగా హజ్రత్ తల్హా రజి ఇలా తెల్పిరి. ఇంతలో నేను మస్జిద్ ముందు ద్వారము నుండి మస్జిద్‌లోకి వచ్చాను. ఆ సమయంలో నేను పచ్చని వస్త్రములు ధరించి ఉన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూసి, అనగా హజ్రత్ తల్హా రజిను చూసి మన్ ఖజా నహ్‌బహు అనగా అని ప్రశ్నించిన వ్యక్తి ఎక్కడా? అని అడిగారు. అప్పుడు ఆ వ్యక్తి ఓ రసూలుల్లా! నేను ఇక్కడే ఉన్నాను అని సమాధానమిచ్చెను. హజ్రత్ తల్హా ఇట్లనిరి. హుజూర్ (స) నా వైపు సూచిస్తూ మన్ ఖజా నహ్‌బహు ను పూర్తి చేసిన వ్యక్తి ఇతడే చూడుము. ఇతడే అందుకు నిదర్శనమని తెల్పినారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 86, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైషి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ).

అబ్దుర్రహ్మాన్ బిన్ ఉస్మాన్ రజి ఇలా తెలిపెను. ఒకసారి మేము హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజియల్లాహు అన్హు వెంట ఉన్నాము. మేము ఎహ్‌రామ్ ధరించి ఉన్నాము. ఎవరో ఒక వ్యక్తి మా వద్దకు ఒక పక్షి మాంసాన్ని బహుమానముగా తీసుకవచ్చెను. హజ్రత్ తల్హా రజియల్లాహు అన్హు ఆ సమయంలో నిద్రిస్తున్నారు. మాలో కొందరు ఆ పక్షి మాంసాన్ని తిన్నారు. మరి కొందరు తినుటకు నిరాకరించారు. హజ్రత్ తల్హా రజియల్లాహు అన్హు నిద్ర నుండి లేచిన తరువాత ఆ మాంసంను తిన్నవారి పక్షమున నిలిచిరి. ఆపై వారిట్లనిరి. మేము కూడ ఎహ్‌రామ్‌లో ఉన్నప్పుడు ఇతరులు వేటాడిన పక్షి మాంసమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో తిన్నాము. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 3, పుట 7, ముసన్నిద్ అబూ ముహమ్మద్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ హదీస్ 1383, మోససతు రిసాలతు 2001)

హజ్రత్ ఉమర్ రజి స్వతంత్ర బానిస అస్లం ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి శరీరంపై రెండు ఎర్రటి మట్టి రంగుతో తయారు చేసిన వస్త్రాలను హజ్రత్ ఉమర్ రజి చూశారు. ఆ సమయంలో వారు ఎహ్‌రామ్‌లోనే ఉన్నారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఓ తల్హా! ఈ రెండు వస్త్రాలు ఎందుకు ధరించావు? అని అడిగిరి. అందుకు వారు అమీరుల్ మోమినీన్ నేను వాటికి మట్టి రంగును అద్దాను అని సమాధానమునిచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఇట్లనిరి. ఓ అనుచర సమూహమా! మీరు ఇమాములు. ప్రజలు మిమ్ములను అనుసరించెదరు. ఒకవేళ ఏ మూర్ఖుడైనా మీ ఒంటిపై ఇలాంటి రెండు వస్త్రాలను చూసినచో, నీవు ఏ రంగును అద్దినా కూడ వారు మాత్రం తల్హా రజి ఎహ్‌రామ్‌లో ఉండి కూడ తెల్లటి వస్త్రాలకు బదులు రెండు రంగు రంగుల వస్త్రాలు ధరించాడు అని ఆరోపణలు చేయుదురు. మరొక కథనములో ఈ పదాలు అధికముగా గలవు. హజ్రత్ ఉమర్ ఇట్లనిరి. ఎహ్‌రామ్ కట్టుకొను వారికి ఉత్తమమైన వస్త్రములు తెల్లటి వస్త్రములు. కావున మీరు ప్రజలను అనుమానం వచ్చు నట్టు నడుచుకొనకుము.

హజ్రత్ హసన్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి తమ ఒక భూమిని హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ కు 7 లక్షల దిర్హామ్‌లకు అమ్మినారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఆ నగదును పూర్తిగా చెల్లించెను. హజ్రత్ తల్హా రజి ఈ నగదును తన ఇంటికి తీసుకవెళ్ళినప్పుడు ఇలా ఆలోచించెను. ఒక వ్యక్తి వద్ద ఇంత డబ్బు ఉన్నప్పుడు అతని గూర్చి అల్లాహ్ తాలా ఎలాంటి ఆదేశాన్ని ఆదేశించునో ఎవరికి తెలియును?. జీవితం మరణంను గూర్చి ఎవరికి తెలియదు. అందువలన హజ్రత్ తల్హా రజి ఆ రాత్రి యంతయు తన రాయబారి ద్వారా అర్హులైన వారికి ఆ డబ్బును పంచిపెట్టమని మదీనా వీధులలో తిరుగుతూ గడిపాడు. అంతలోనే ఉదయమైనది. అప్పటి వరకు వారి వద్ద ఆ డబ్బులో నుండి ఒక దిర్హామ్ కూడ మిగలలేదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 164-165, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఇబ్నే జరీరా రజి ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజి మస్జిద్ నుండి బయటికి వెళ్ళుచున్న సమయంలో హజ్రత్ తల్హా రజి వారిని కలిసెను. హజ్రత్ తల్హా రజి ఇట్లనిరి. మీ 50వేల దిర్హామ్‌లు నా వద్ద ఉన్నవి. నేను వాటిని మీ నుండి తీసుకున్నాను. కావున వాటిని మీరు తీసుకొనుటకు ఎవరినైన మా ఇంటికి పంపగలరు అని తెల్పినారు. అనగా ఏదో అవసరం ఉన్నప్పుడు తీసుకున్నాడు. అవసరం తీరిపోయింది కావున తిరిగి ఇచ్చివేయుచున్నాడు.






అందుకు ఉస్మాన్ రజి వారితో మీ సద్గుణం వలన నేను ఆ డబ్బును మీకు బహుమానంగా ఇచ్చానని సమాధాన మిచ్చారు. (అల్ బదాయతు వన్నిహాయతు లి ఇబ్నే అసీర్ సంపుటి 4, పుట 208, భాగం 7, ప్రచురణ హిజ్రి 35వ సం॥. ఫసల్ ఫి జికర్ షమిఅ మిన్ ఖుత్బా..... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001).

జమల్ యుద్ధంలో హజ్రత్ తల్హా రజి వీరమరణం పొందారు. ఈ విషయంలో ఒక కథనము ఈ విధముగా గలదు. ఖైస్ బిన్ అబూ హాజిమ్ ఇలా ఉల్లేఖించారు. మర్వాన్ బిన్ హాకం జమల్ యుద్ధంలో హజ్రత్ తల్హా రజి మోకాలుకు బాణాము వేయగా నరం తెగి రక్తం కారిపోసాగింది. చేతితో పట్టుకొనగా అగిపోయేది. వదిలి పెట్టగా రక్తం కారిపోతుండేది. హజ్రత్ తల్హా రజి ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణం ! ఇప్పటి వరకు మా వద్దకు వారి బాణాలు రాలేదు. మరల ఇట్లనెను. గాయాన్ని వదిలిపెట్టుము. ఎందుకనగా ఈ బాణము అల్లాహ్ వైపు నుండి వచ్చెను.

హజ్రత్ తల్హా జమల్ యుద్ధంలో హిజ్రి 36వ సంవత్సరం, జమాదిఉ స్సాని 10 తేదిన వీరమరణం పొందారు. వీరు వీరమరణం పొందిన సమయంలో వీరికి 64 సంవత్సరాలు గలవు. మరొక కథనములో 62 సంవత్సరాలు అని గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 167-138, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

సయీద్ బిన్ ముసయ్యిబ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిల లోపాలను తెలుపుచుండెను. హజ్రత్ సఅద్ బిన్ మాలిక్ రజి అనగా హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి అతనిని అడ్డుకొనిరి. ఆపై నా సోదరులను గూర్చి చెడుగా మాట్లాడకుము. నేను ఒప్పుకోను అని అడ్డుకొనిరి. హజ్రత్ సఅద్ రజి లేచి నిలబడిరి. ఆ తరువాత రెండు రకాతుల నమాజ్ సల్పి ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఇతడు అన్న మాటలు ఒకవేళ నీకు కోపాన్ని తెప్పించినచో నీవు నా కళ్ళ ముందు ఇతనిపై ఏదేని సమస్యను అవతరించుము. అతనిని ప్రజలకు గుణపాఠంగా నిలబెట్టుము. ఇంతలో అతడు వెళ్ళుచుండగా అతని ముందు నుండి ఒక ఒంటె ప్రజలను త్రోసుకుంటూ ఎదురుగా రాసాగెను. ఆ ఒంటె అతనిని రాళ్ళ ప్రాంతములో పట్టుకొనెను. అతనిని తన చాతి మరియు నేల మధ్యలో ఉంచి నలిపి వేసింది. కథకుడు ఇలా తెలిపెను. ప్రజలు హజ్రత్ సఅద్ రజి వెనుకాల ఓ అబూ ఇస్హాఖ్! నీకు శుభము కల్గుగాకా!, నీ దుఆ స్వీకరించబడింది అని అంటూ వెంబడించడంను నేను చూశాను. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 88, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైషి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

అలీ బిన్ జైద్ రజి తన తండ్రితో ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి హజ్రత్ తల్హా రజిను ఒక కలలో చూసెను. వారు ఆ కలలో నీళ్ళు నన్ను ఇబ్బందికి గురిచేస్తున్నాయి. కావున మీరు నా సమాధిని మరొక చోటుకు మార్చుము అని తెల్పిరి. మరల అతనికి వారు రెండవ సారి కలలోకి వచ్చి ఆ విషయాన్నే గుర్తుచేశారు. ఆ వ్యక్తి అలా మూడు సార్లు ఆ కలను చూసిన తరువాత హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి వద్దకు వెళ్ళి తన కలను వారికి తెల్పినారు. ప్రజలు అక్కడికి వెళ్ళి చూడగా వారు సమాధి ప్రాంతమంతయు నీటి వలన పచ్చగా మొలకెత్త సాగింది. కావున ప్రజలు హజ్రత్ తల్హా రజిను ఆ సమాధిలో నుండి తీసి మరొక చోట సమాధి చేశారు. కథకుడు ఇట్లనెను. ఇప్పటికి నేను వారి కళ్ళకు పెట్టిన కాపూరను నా కళ్ళతో చూస్తున్నాను అని తెలిపెను. అందులో ఎలాంటి మార్పు రాలేదు. కేవలం వారి తలవెంట్రుకలలోనే మార్పులు చోటు చేసుకున్నాయి. అవి వాటి చోటు నుండి ప్రక్కకు జరిగిపోయాయి. ప్రజలు హజ్రత్ అబూ బక్రహ్ రజి గృహాలలో నుండి ఒక గృహాన్ని 10వేల దిర్హమ్లకు కొనుగోలు చేసి అందులో హజ్రత్ తల్హా రజి సమాధి చేశారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 88, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైషి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

హజ్రత్ తల్హాబిన్ ఉబైదుల్లాహ్ రజికు ఇరాక్లో ఉన్నటువంటి భూమిపై సుమారుగా నాలుగు నుండి ఐదు లక్షల దీనార్ల పంట పండేది. వారి భూమి ద్వీపపు ఆకారములో ఉన్నటువంటి సిరాజు ప్రాంతములో అరబ్ నుండి పశ్చిమాన ప్రారంభమై ఉత్తర దక్షిణ ధృవాల పర్వత ప్రాంతాల వరకు వ్యాపించి ఉండెను. ఆ ప్రాంతాన్ని జబలుస్సిరా అని పిలచేవారు. అక్కడ కూడ సుమారుగా 10వేల దీనారుల పంటలు పండేవి. వారికి ఉన్నటువంటి ఇతర ప్రాంతాల భూమిలో కూడ పంటలు పండేవి. బనూ తైమ్ తెగకు చెందిన పేదవారందరికి వారు ఏదో విధముగా సహాయము అందించేవారు. వారి వితంతువులకు మరల వివాహాలు చేయించేవారు. వారి కుటుంబాలను పోషించేవారు, వారి వృద్ధులకు సేవలు చేయుటకు సేవకులను కూడ ఏర్పాటు చేశారు. వారిలో అప్పులు ఉన్నవారి అప్పులను వీరే చెల్లించేవారు. అందరి అప్పులను తీర్చారు. ప్రతి సంవత్సరం వారికి పంట రాగానే అందులో నుండి 10వేల దిర్హమ్లను హజ్రత్ అయిషా రజికు బహుమానంగా పంపేవారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 166, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ఫర్హంగ్ సీరత్ రచయిత సయ్యద్ ఫజులుర్రహ్మాన్ పుట 147, జావిర్ అకాడమి పబ్లికేషన్ కరాచి 2003)

హజ్రత్ ముఅవియా మూసా బిన్ తల్హా రజిను అబు ముహమ్మద్ అనగా హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఎంత డబ్బును మీకు వదిలినాడు అని ప్రశ్నించెను. అందుకు వారు 22 లక్షల దిర్హమ్లు, 2 లక్షల దీనార్లు అని సమాధానం ఇచ్చారు. వారికి ఈ డబ్బు అంతయు వివిధ ప్రాంతాలలో ఉన్నటు వంటి భూములలో పండే పంటల ద్వారా వచ్చేది.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 166, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ తల్హా రజి జమల్ యుద్ధంలో వీరమరణం పొందారు. ఈ విషయం ముందగానే తెలుపడం జరిగింది. ఆ విషయంను గూర్చి రాబోవు జుమా ప్రసంగంలో వివరముగా ప్రస్తావించెదను. తద్వారా మన మనస్సులో తలెత్తు ఎన్నో ప్రశ్నలకు అక్కడ మనకు సమాధానం లభించును. ఇన్షా అల్లాహ్ రాబోవు జుమాలో ప్రస్తావించెదను.

నేను గత జుమాలో తెల్పినట్లుగా నేడు వ్యాపిస్తున్నటు వంటి కరోనా వైరస్ నుండి తప్పకుండా జాగ్రతలు తీసుకోగలరు. మస్జిద్లకు వచ్చేటప్పుడు కూడ జాగ్రతలు పాటిస్తూ రాగలరు. కొద్ది పాటి జర్వం ఉన్నప్పటికి, ఏదేని శరీరక బాధ ఉన్నప్పటికి ప్రజలు సమూహాలుగా ఉన్న ప్రాంతాలకు వెళ్ళకూడదు, స్వయముగా మీరే వారి నుండి దూరముండలగరు. ఇతరులను కూడ దరి చేరకుండా జాగ్రతలు తీసుకోగలరు. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని ఇలాంటి విపత్తుల నుండి కాపాడమని ప్రత్యేకించి దుఆలు చేయగలరు.

**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

**వాఖ్ఫీనే నౌ బాలల తరగతులు:**

ఈ కార్యక్రమము చి॥ అలీ షహర్ యార్ పవిత్ర ఖుర్‌ఆన్ పఠనముతో ప్రారంభించబడింది. ఉర్దూ అనువాదంను చి॥ తాహా షకీల్ చదువి వినిపించగా, ఆ తరువాత చి॥ నదీమ్ అహ్మద్ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీస్‌ను అరబి పదాలలో వినిపించెను. ఆ హదీస్ ఉర్దూ అనువాదంను చి॥ మస్రూర్ అహ్మద్ చదివి వినిపించెను. ఆ హదీస్ ఈ విధముగా గలదు. హజ్రత్ అబూ హురైర రజి ఇలా ఉల్లేఖించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. అల్లాహ్ తాలా ఇలా తెల్పినాడు. నా దాసులు నన్ను తిరస్కరిస్తుంటారు. వాస్తవానికి అలా చేయకూడదు. వారు నన్ను దూషిస్తుంటారు వాస్తవానికి అలాంటి హక్కు వారికి లేదు. నన్ను తిరస్కరించడమనగా అల్లాహ్ తాలా ఇప్పుడు మనలను సృష్టించినట్లుగా అతడు మరల మనలను సృష్టించడు అని వారు పలుకు తుంటారు. నన్ను దూషించడమనగా అల్లాహ్ తాలా ఒకరిని తన కుమారుడిగా చేసుకున్నాడు అని పలుకుతుంటారు. వాస్తవానికి నేను సమద్‌ను అనగా ఎవరి అవసరం లేనివాడను, నాకు కుమారుడు లేడు, నేను మరెవరి చేత పుట్టించబడలేదు. అనగా నేను ఒకరికి కుమారుడను కాను, నాకు ఎలాంటి కుమారుడు గాని, సమానులు గాని లేరు. (మస్నద్ అహ్మద్ సంపుటి2, పుట 317)

ఆ తరువాత చి॥ ఖర్రం షహ్జాద్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ క్రింది ఉపదేశమును చదివి వినిపించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు: “ కావున అనాధిగా మరియు ప్రపంచం సృష్టించబడినప్పటి నుండి దేవున్ని గుర్తించడమనేది ప్రవక్తలను గుర్తించడంతోనే ముడిపడి యున్నది. కావున ప్రవక్తుత్వ మాధ్యమము లేకుండా భక్తిపారవశ్యం పొందడం అసాధ్యం మరియు కష్టతరం. దేవుని రూపాన్ని చూడడానికి ప్రవక్త ఒక అద్దం లాంటివాడు. కావున ఈ అద్దం ద్వారానే దేవుని రూపము మనకు కనిపిస్తుంది. దేవుడు తనకు తాను ప్రపంచంపై బహిర్గతం కావాలని నిశ్చయించుకున్నచో అతని శక్తులకు ప్రతిరూపమైన ప్రవక్తలను ఈ ప్రపంచములో అవతరింపజేస్తాడు. ఆపై తన దైవవాణితో వారిని సత్కరిస్తుంటాడు. తన సంరక్షణ లక్షణ శక్తిని వారి ద్వారా ప్రదర్శిస్తుంటాడు. అప్పుడు దేవుడు ఉన్నాడనే విషయాన్ని ప్రపంచం మరల గుర్తిస్తుంది. కావున దేవున్ని గుర్తించుటకు అనాధిగా కొనసాగుచున్న నిర్దేశిత సాంప్రదాయం ప్రకారంగా ఎవరి ఉనికి అనివార్యమగునో వారిని విశ్వసించడం కూడ దైవరాధనలో ఒక భాగమే అవుతుంది. వీరిని విశ్వసించకుండా దైవారాధన సంపూర్ణం కాజాలదు. ఎందుకనగా ప్రవక్తలు ప్రదర్శించునట్టి ఆకాశ సంకేతాలు, అద్భుత శక్తులు లేకుండా సంపూర్ణ విశ్వాస చెలిమతో జనించునట్టి ప్రత్యేక దైవభక్తి, దైవజ్ఞానం లభించడమనేది సాధ్యం కాదు. దేవుడు ప్రదర్శించబడుటకు ప్రవక్తుత్వమనే ఒక జాతి మాత్రమే గలదు. అత్యంత చురుకుదనం, అత్యంత గోప్యమయం, అత్యంత అదృశ్యతత్వం గల దేవుడు వారి ఉనికి ద్వారనే ప్రదర్శితమవుతాడు. పైగా అనాధిగా దాగివున్న ఖజాన లాంటి అతడి పేరే దైవం. ప్రవక్తల ద్వారానే గుర్తింపబడుతాడు. అలా కానిచో ఆచరణాత్మకంగా సంపూర్ణతను కల్గియున్నటి వంటి దేవుని దృష్టిలో ఆరాధనగా భావించబడే ఆ దైవారాధనను ప్రవక్తల మాధ్యమం లేకుండా సాధించడం నేను ముందుగా తెల్పినట్లుగా విజ్ఞతకు భిన్నమే గాకుండా భక్తి ఉధ్యమానికి కూడ వ్యతిరేక మనబడును. ” (హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 115-116).

ఆ తరువాత చి॥ హసన్ మహ్మూద్ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ క్రింది నజంను చదివి వినిపించెను.

హంద్ వ సనా ఉసీకో జో జాతే జావదాని
హంసర్ నహి హై ఉస్‌కా కోయి న కోయి సాని

నజంలోని కొన్ని పంక్తులను ఎన్నిక చేసుకొని మధురస్వరంతో చదివి వినిపించెను.

ఆ తరువాత చి॥ నూర్ అహ్మద్ రజా మరియు చి॥ హంజా ఇబ్తిసామ్‌లు దైవ నిదర్శం అనే అంశంపై తమ వ్యాసాన్ని అనేక నిదర్శనాలతో వినిపించడం జరిగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వాఖ్ఫీనే నౌ బాలలకు ప్రశ్నించుటకు అనుమతి నిచ్చారు.

ముందుగా ఒక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని ఎందుకు సృష్టించాడు?. అందుకు సమాధానమునిస్తూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెల్పినారు: ఇది దేవుని ఇష్టంపై ఆధారపడి ఉన్నది. మీరు కాగితాలతో పడవలు తయారు చేస్తుంటారు కదా?. మీలో కోరిక కల్గినందున మీరు అలా తయారు చేస్తారు. అలాగే అల్లాహ్ తాలా కూడ తన ఇష్టానికి అనుగుణముగా నడుచుకొంటాడు. అల్లాహ్ తాలా ఈ సృష్టిని పుట్టించాడు. ఆ తరువాత ఈ ప్రపంచాన్ని పుట్టించాడు. ఆ తరువాత ఈ ప్రపంచములో మానవులను పుట్టించాడు. ఆ తరువాత నేను ఈ ప్రపంచాన్ని నిరార్ధకముగా పుట్టించలేదని, ఒక ఉద్దేశంతోనే పుట్టించానని, ఫలితముగా పుణ్యాత్ములకు పుణ్య ప్రతిఫలములను అందించి, వారి పట్ల ప్రీతిని కల్గి, వారికి బహుమానములను అందించాలని నిర్ణయించు కున్నట్లుగా, అందుకే ఈ ప్రపంచాన్ని సృష్టించినట్లుగా అల్లాహ్ తాలా తెల్పినాడు. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీరు నా ఆదేశాలను శిరసా వహించగలరు, సత్కార్యములను ఆచరించుము. అప్పుడు నేను కూడ మీకు బహుమతులను ఇస్తూ ఉంటాను. మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెల్పిరి. మీరు పెద్దవారైన తరువాత ఈ ప్రపంచాన్ని సృష్టించడంలోని మరికొన్ని ఆంతర్యములు మీకు అర్ధమవుతుంటాయి.

మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. హాలెండ్‌లో మనం అహ్మదియ్యత్‌ను ఏ విధముగా వ్యాపింప జేయగలము?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. : అందుకై మీరు మంచి పనులను చేసి చూపాలి. నేను అహ్మదియ్య ముసల్మానుడిని అనే విశిష్టతను మీరు చూపాలి. అందుకు మంచి పనులు చేసి చూపాలి. నమాజ్‌కు సమయమైనచో మీరు మీ టీచర్‌తో అనుమతి తీసుకొని స్కూల్‌లోనే నమాజ్ చదువండి. అప్పుడు మీరు ఏమి చేస్తున్నారని ప్రజలు మిమ్ములను ప్రశ్నించెదరు. అందుకు మీరు మేము నమాజ్ చదువుచున్నాము. ప్రతిరోజు మేము 5 పూటల నమాజ్‌లు చేస్తాము. దేవుడిని ఆరాధించాలని అల్లాహ్ తాలా మమ్ములను ఆదేశించాడు అని సమాధానములు ఇవ్వవచ్చును. ఆపై మంచి పనులు చేసినచో ప్రజలు మీవైపు ఆకర్షితు లవుతారు. మంచిగా మాట్లాడవలెను. చెడు పనులు చేయకూడదు. అల్లరులు చేయకూడదు. అప్పుడు వీరు ఎంతో మంచి పిల్లలు, ఎన్నో మంచి పనులు చేస్తున్నారు అని ప్రజలు మీ గురించి మంచి అభిప్రాయాన్ని ఏర్పర్చుకుంటారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఈ విధముగా తెల్పినారు: చదువులో కూడ మీరు రాణించాలి. ఆటలలో కూడ మీరు ముందుండాలి. అప్పుడు కూడ ప్రజలు మీవైపు ఆకర్షితులవుతారు. ఆ తరువాత

**ఎం.ఎస్.సి ఫిజిక్స్ మరియు బి. ఎడ్ అర్హత గలవారికి ఉద్యోగ అవకాశం:**

సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ ఆధ్వర్యంలోని నజారత్ తాలీమ్‌లో ఒక ఉపాధ్యాయ ఖాళిని భర్తి చేయుటకై ఒక ప్రకటణ వెలువడింది. ఆసక్తి గల అభ్యర్ధుల కొరకు నిబంధనలు క్రింద పేర్కొనడం జరుగుతుంది.

1) ఆసక్తి గల అభ్యర్ధులు యు.జి.సి అనుమతి గల ఏదేని విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎస్.సి ఫిజిక్స్ మరియు బి.ఎడ్ 50%మార్కులతో ఉతీర్ణులై ఉండాలి.

2) ఏదేని కాలేజిలో +2కు చెందిన ఫిజిక్స్ బోధించిన 2 సం॥ అనుభవం ఉండాలి. 3) ఆసక్తి గల అభ్యర్ధి వయస్సు 22 నుండి 37 మధ్యలో ఉండాలి.

4) కేంద్రీయ ఉద్యోగ కమిటి ద్వారా అర్హత సాధించిన వారినే ముఖాముఖికి ఆహ్వానించడం జరుగుతుంది. 5) వ్రాత పరీక్షలో, ముఖాముఖిలో అర్హత సాధించిన వారు నూర్ ఆసుపత్రిలో దేహాదుర్య పరీక్షలు చేయించుకొని ఫిట్‌నెస్ పత్రమును సమర్పించవలసి ఉంటుంది. 6) ముఖాముఖి కోసం, దేహాదుర్య పరీక్షల కోసం ఖాదియాన్ వచ్చి పోవుటకు అయ్యే ఖర్చులన్ని అభ్యర్ధియే భరించవలెను.

7) భర్తి జరిగినచో ఖాదియాన్ ఉండడానికి అభ్యర్ధియే స్వయముగా నివాస ఏర్పాటు చేసుకోవలెను. 8) బదర్ వార పత్రికలో ఈ ప్రకటన ప్రచురించబడిన రెండు మాసాలకు పరీక్ష తేదీలను ప్రకటించడం జరుగుతుంది. 9) ఈ ఉద్యోగ భర్తికై నజారత్ దివాన్ నుండి ఫారమును తెప్పించుకొని, సూచనల మేరకు ఫారమును నింపి ఖాదియాన్‌కు పంపగలరు.

వారికి అహ్మదియ్యత్‌ను గూర్చి పరిచయం చేసిన తరువాత ఇక దేవుని ఇష్టం. మనస్సును అల్లాహ్ తాలాయే తెరుస్తాడు. కొంత కాలం తరువాత స్వయముగా ప్రజలే ఇటువైపు ఆసక్తిని కనబర్చెదరు. అహ్మదియ్యత్‌ను మనకు ఒక బాలుడు తెల్పినాడు కదా! అని వారు ఆలోచిస్తుంటారు. సద్భావన గలవారు స్వయముగా ధార్మికత వైపు ఆసక్తిని కనబరుస్తుంటారు. బలవంతముగా మనం ఎవరిని కూడ అహ్మదీయులుగా మార్చలేము. కాని మంచి పనులు చేసినచో ప్రజలు మీ నడవడికను చూసి స్వయముగా మీ వైపు ఆకర్షితులవుతారు. ఆ తరువాత అన్వేషణలు ప్రారంభిస్తారు, చివరికి ఏదో ఒక రోజున వారు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారు.

ఆ తరువాత మరోక బాలుడు, విరామ సమయంలో హుజూర్ ఎం చేస్తుంటారు? అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ముందుగా నాకు విరామ సమయం లభించినచో బాగుండునని ఎదురు చూస్తుంటాను అని సమాధానమునిచ్చారు.

మరల మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. ప్రపంచములో అన్నింటి కన్న ముందు ఏ వస్తువు పుట్టించ బడింది?. అందుకు సమాధానముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినారు: అన్నింటి కన్న ముందు ఏ వస్తువును పుట్టించాడనే విషయం అల్లాహ్ తాలాకే తెలియును. మొత్తానికి అల్లాహ్ తాలా భూమిని పుట్టించినప్పుడు ఇది చాలా వేడిగా ఉండేది. మంటలతో నిండి ఉన్నది. బొగ్గులతో కూడి ఉన్నది. ఆ తరువాత దీనిపై నెమ్మది నెమ్మదిగా వర్షం కురిసింది. అలా ఈ భూగోళం చల్లదనముగా మారింది. ఒకవేళ ప్రపంచమనగా ఈ భూగోళాన్ని తీసుకున్నచో మొదట ఇక్కడ నలువైపుల నిప్పు మాత్రమే ఉండేది. చాలా కాలం తరువాత ఆ మంటలు చాల్లారిపోయాయి. ఆ తరువాత జనజీవనం ప్రారంభమైనది. ఇంతకంటే పూర్వము అల్లాహ్ తాలా ఎన్ని భూగోళాలను పుట్టించాడో అది అల్లాహ్ తాలాకే తెలియును. ఇప్పుడు మనం నివసిస్తున్న ఈ భూగోళం కూడ కొన్ని లక్షల అరబ్ సంవత్సరాల పురాతనమైనది. అంత పురాతన కాలపు చరిత్రను ఎవరు తెలుసుకోగలరు. ఏ వస్తువు మొదట పుట్టించబడిందనే విషయం ఎవరికి తెలుస్తుంది?. కాని ఇప్పుడున్న ఈ భూగోళం ప్రారంభంలో ఒక అగ్నిగోళ వలే ఉండేది. నెమ్మది నెమ్మదిగా చల్లబడింది. ఆ తరువాత కాలంలో దీనిపై జనజీవనం ఏర్పడింది. ముందుగా బాక్టీరియా పుట్టింది, ఆ తరువాత ఇతర ప్రాణులు, జంతువులు పుట్టించబడ్డాయి. ఆ విధముగా అల్లాహ్ తాలా వివిధ దశలలో ఈ ప్రపంచాన్ని సృష్టించడం జరిగింది.

మరల మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. వాఖ్ఫీనే నౌ బాలలు పెద్దవారైన తరువాత మురబ్బీ కావాలని భావిస్తున్నారు, కాని ప్రస్తుతం వారిలో మురబ్బి కావాలనే కోరిక లేదు. కావున వారు ఏమి చేయాలి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమునిచ్చారు. ఆసక్తి లేకున్నను మురబ్బియే కావాలని ఎవరు అన్నారు?. ఎవరిపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఒకవేళ మీ తల్లిదండ్రులు మీరు మురబ్బికావాలని కోరుకున్నచో మీరు మురబ్బిలుగా అవడం కోసం ప్రయత్నించండి. లేదా మీ కోరిక మేరకు డాక్టర్లు కావచ్చును, ఇంజనీయర్లు కావచ్చును. న్యాయవాది కావాలనే కోరిక గలవారు న్యాయవాదులు కావచ్చును. లేదా మరేదైన ప్రత్యేక వృత్తి విద్యనభ్యసించాలని కోరిక ఉన్నచో అనుమతి తీసుకొని అభ్యసించవచ్చును. అనేక మంది వాఖ్ఫీనే నౌ బాలలు గలరు. ప్రతి ఒక్కరు జామిఅ అహ్మదియ్యాలో చదవలేరు కదా!. చదవడం కూడ సాధ్యం కాదు. తమ పిల్లలు మురబ్బీలు కావలని తల్లిదండ్రులకు కోరిక ఉంటుంది. కాని మొదటి నిర్ణయం మీకే ఉంటుంది. ఒకవేళ మీ మనస్సులో కోరిక ఉన్నచో మీరు మురబ్బీలు కావచ్చు. లేదా మీకు అవకాశం గలదు. ఒకవేళ ఏ రంగాన్ని ఎంచుకోవాలో తెలియని స్థితిలో ఉన్నచో మొదట మురబ్బీకే ప్రాధాన్యత నివ్వాలి. ఆ తరువాత డాక్టర్లు, టీచర్లు, మరియు ఇతర శాఖలను ఎంచుకోవచ్చును.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆ బాలుడిని పెద్దయ్యాక నీవు ఏమవుతావని ప్రశ్నించగా, ఆ బాలుడు నేను మురబ్బీని అవుతానని సమాధానమునిచ్చెను. అందుకు ఒకవేళ నీకు మురబ్బీ కావాలనే కోరిక ఉన్నచో నీకు చింతన ఎందుకు?. ఇతరులెవరైన మరేదైన శాఖలో చేరాలనుకుంటే వారు నాకు ఉత్తరము వ్రాసి అనుమతి తీసుకోవచ్చును.

మరల మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. హుజూర్ మీరు అల్లాహ్ తాలాకు ప్రియమైన దాసుడిగా మారుటకు ఏ దుఆ చేశారు?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమునిచ్చారు. ఓ అల్లాహ్! నీవు మాపట్ల సంతృప్తిని వ్యక్త పర్చుమని సాధారణముగా మనమందరం దుఆలు చేయాలి. ఒకవేళ ఖలీఫా కావడం కొరకు నేను ఏదైనా ప్రత్యేక దుఆ చేశానని నీవు ఆలోచిస్తున్నచో అలా ఎవరు కూడ దుఆలు చేయరు. ఆం ఓ అల్లాహ్! మాకు సత్కార్యములు చేయు భాగ్యమును కల్పించుమని, మమ్ములను స్వచ్ఛమైన అహ్మదీయులుగా తీర్చిదిద్దమని, వర్తమాన ఖలీఫాగారి ప్రతి ఆదేశాన్ని శిరసా వహించునట్లు చేయమని, ఇతరులకు ప్రయోజనంను చేకూర్చు పనులు చేయు అదృష్టమును కల్పించమని తప్పకుండా దుఆలు చేసుకోవాలి.

మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. అప్పుడప్పుడు మేము ప్రయాణంలో ఉన్నప్పుడు వాహనంలోనైన లేదా రైలులోనైన కూర్చున్న చోటనే నమాజ్ సమయం కాగానే నమాజ్ చేస్తుంటాము. కాని ఖాన కాబా ఎటువైపు ఉన్నదో ఆ సమయంలో ఖచ్చితముగా తెలియదు. అలాంటి సమయంలో ఏమి చేయాలి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. మీరు ప్రయాణం చేస్తున్నప్పుడు మీకు అనుమతించ బడుతుంది. ఇందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి నిచ్చారు. ఒకవేళ మీకు ఖిబ్లా ఎటువైపు ఉన్నది అనే విషయం ఖచ్చితముగా తెలియకున్నచో, మరేదేని తప్పని స్థితిలో ఉన్నచో అనుకూల దిశలోనే నమాజ్ తప్పకుండా సలుపవలెను. మొత్తానికి అల్లాహ్‌నే ఆరాధించడం జరుగుతుంది. అనివార్య స్థితులలో సౌలభ్యాన్ని అనుసరించి నమాజ్ చదువ వచ్చును. ఇందులో ఎలాంటి తప్పు లేదు. కాని సమయానికి నమాజ్ చదవడం మాత్రం తప్పని సరి. నమాజ్‌ను వదిలి వేయకూడదు.

మరల ఆ బాలుడే ఇట్లు విన్నవించుకొనెను. నా చూపు మందగిస్తున్నది. కావున దుఆ కొరకు మీకు విన్నపం చేస్తున్నాను అని తెలుపగా, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. అల్లాహ్ తాలా కనికరించుగాకా!, నీ కన్నుల వైద్య పరీక్షల


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరఫున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 16 APR 2020 Issue No. 16.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

రిపోర్ట్‌లను నాకు పంపించుము. ఆ తరువాత నిర్ధేషిత హోమియో మందులను ఉపయోగించుము.

మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. నాకు మరియు ఒక క్రైస్తవ మిత్రుడితో వాగ్వివాదం జరుగుతుంది. కేవలం ఒక్క ఏసుక్రీస్తునే విశ్వసించినచో స్వర్గం లభిస్తుందని అతడు వాదిస్తున్నాడు. ఇంత వరకు నేను అతనికి ఎలాంటి సరైన సమాధానం ఇవ్వలేక పోవుచున్నాను. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. అతనికి నీవు ఈ విధముగా సమాధానము ఇవ్వుము. నీవు మంచి విషయాన్నే చెప్పుచున్నావు. కేవలం ఏసుక్రీస్తును విశ్వసించినచో స్వర్గం లభిస్తుందని నీవు అంటున్నావు. కాని మేము ప్రవక్తలందరిని విశ్వసించినప్పుడే స్వర్గం లభిస్తుందని అంటున్నాము. మేము హజ్రత్ ఏసు క్రీస్తునుకూడ ఒక ప్రవక్తగా విశ్వసిస్తాము. వారిని అల్లాహ్ తాలా యొక్క ఒక సత్య ప్రవక్తగా నమ్ముతాము. వారు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించెదరని భవిష్యవాణి చేశారు. ఆ భవిష్యవాణి బైబిల్‌లో కూడ గలదు. ఆ భవిష్యవాణిని అనుసరించే మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసిస్తున్నాము. అంతకు మించి మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక మసీహ్ అవతరించునని భవిష్యవాణి చేశారు. మేము ఆ మసీహ్‌ను కూడ విశ్వసిస్తున్నాము. ప్రవక్తలందరిని విశ్వసించాలని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పినాడు. కావున మేము ప్రవక్తలందరిని విశ్వసించుచున్నాము.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు: నీవు అతనితో ఇలా అనుము. ఒకవేళ స్వర్గాన్ని ఇచ్చువాడవు నీవే అయినచో నాకు స్వర్గాన్ని ఇవ్వకుము. ఒకవేళ స్వర్గాన్ని అల్లాహ్ తాలా ఇచ్చువాడైనచో మేము అల్లాహ్ ఆదేశాలను విశ్వసించుతాము, ఆచరిస్తాము. ఆం ఒకవేళ స్వర్గము మీ చేతిలో ఉన్నచో అట్టి స్వర్గము మాకు అక్కర్లేదు. అంతేగాని ఈ విషయంలో వాగ్వివాదం చేయవలసిన అవసరమే లేదు. కొందరు మొండివారు ఉంటారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించినంత మాత్రాన్నే మీకు స్వర్గము లభిస్తుందని ఎక్కడ వ్రాసి ఉంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తెతో ఇలా అన్నారు. ఒకవేళ నీవు సత్కార్యములు చేయకుండానే కేవలం నీవు ఒక ప్రవక్త కుమార్తెవనే కారణంతో స్వర్గంలో ప్రవేశించెదనని భావించకుము.

నడవడికతోనే జీవితం ఏర్పడుతుంది. స్వర్గంకూడ, నరకం కూడ!

అందుకే తమ నడవడిక ఎల్లప్పుడు ఆదర్శవంతముగా ఉండేటట్లు చూసుకోవాలి. అప్పుడే అల్లాహ్ తాలా వారికి ఒక బహుమతిని సత్కరిస్తాడు. మిగిలిన విషయానికి వచ్చినచో అల్లాహ్ తాలా యొక్క కరుణా చాలా విశృతమైనది. తాను క్షమిస్తాను అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. ఒక వ్యక్తి చాలా పాపాలు చేశాడు. అతడు 99 మందిని హత్య చేశాడు. నీవు నరకానికి పోతావు అని ప్రతి ఒక్కరు అతనిని నిందించేవారు. నీవు నరకానికి పొతావు అని అతడిని ఎవరు నిందించిన అతడు వారిని హతమార్చేవాడు. చివరికి ఒకరు మాత్రం నీవు ఫలాన వ్యక్తి వద్దకు వెళ్ళుము, అతడు నీకు స్వర్గపు దారిని చూపును అని అతనికి సలహా ఇచ్చెను. అందుకు అతడు అతనివైపు ప్రయాణించసాగెను. అతడు ప్రయాణంలో ఉండగానే మరణించాడు. అతని వద్దకు స్వర్గపు దేవదూతలు వచ్చారు, నరకపు దూతలు వచ్చారు. నరకపు దూతలు ఇతడు చాలా పాపాలు చేశాడు, కావున మేము ఇతనిని నరకానికి తీసుక పోవడానికి వచ్చాము అని తెలిపారు. అందుకు స్వర్గపు దేవదూతలు అలా కాదు, ఇతడు మంచి కోసం వెళ్ళుచున్నాడు. కావున మేము ఇతనిని స్వర్గమునకు తీసుకవెళ్ళాలి అని తెలిపారు. మొత్తానికి చాలా సమయం వాదించుకున్న తరువాత అతడు ఎటువైపు ఎక్కువగా అడుగులు వేసాడో కొలువాలని నిర్ణయించుకున్నారు. ఒకవేళ అతడు స్వర్గమును పొందుటకు ఏ మహాత్ముని వద్దకు వెళ్ళుచున్నాడో అతని స్థావరానికి, ఇతనికి మధ్య దూరం తక్కువగా ఉన్నచో ఇతనిని మేము స్వర్గానికి తీసుకవెళ్ళెదమని స్వర్గపు దేవదూతలు పలికారు. కాని అతడు బయలు దేరిన ప్రాంతము నుండి కొద్ది దూరమే ప్రయాణించినచో అతనిని నరకంనకు తీసుకవెళ్ళెదమని నరక దూతలు తెల్పినారు. ఇది ఒక హదీస్. కొలతలు ప్రారంభించగా మంచిని నేర్చుకొనుటకు అతడు వెళ్ళుచున్న మార్గపు దూరం తక్కువగా తేలింది. ఆ మార్గము వైపు అతడు చాలా దూరం ప్రయాణించాడు. కావున అల్లాహ్ తాలా అతనిని స్వర్గములో ప్రవేశింపజేశాడు. పైగా అతడు అల్లాహ్ తాలా తనను క్షమించుననే సదుద్ధేశమును కల్గి యున్నాడు. చివరి వరకు అందుకు అనుగుణముగానే ప్రయత్నించాడు. కావున ఎప్పుడు గాని అంతిమ ఫలితము ఉత్తమముగా వెలువడాలని దుఆ చేయాలి. దీనిని ఆధారము చేసుకొనియే అల్లాహ్ తాలా సత్కరించును. అంతేగాని ఎవరు కూడ ఎవరిని స్వర్గంలోకి తీసుకవెళ్ళలేరు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా తెల్పినారు. మీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి వారి బోధనలను తప్పకుండా ఆచరించగలరని అల్లాహ్ తాలా ఖచ్చితముగా తెల్పినాడు. కేవలం బాహ్యముగా నమాజ్‌లు సలుపడం, తమను తాము ముసల్మానులమని చెప్పుకోవడం ఫలితానివ్వదని ఖుర్ఆన్ షరీఫ్‌లో పేర్కొనబడింది. పవిత్ర ఖుర్ఆన్‌లో ఫవయిలున్ లిల్ ముసల్లీన్ అని పేర్కొనబడింది. అనగా భక్తి రహిత నమాజ్‌లు వినాశనానికి గురి చేయును. అట్టి నమాజ్‌ల వలన నష్టం వాటిల్లుతుంది. ప్రతి పని అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనునట్లుగా చేస్తుంది. కేవలం కలిమా చదివినంత మాత్రాన వారు ముసల్మానులు అయిపోరు. వారు అన్యారాధన చేయకపోవడం మంచిదే. అన్యారాధన చేయడం పెద్ద పాపమనబడుతుంది. అన్యారాధన చేయువారిని క్షమించనని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. కాని వాస్తవమేమనగా, ముసల్మానులు అనబడిన తరువాత అందుకు అనుగుణముగా ఆచరించడం కూడ అనివార్యమే. స్వర్గము నరకము అనే తీర్మాణం అల్లాహ్ తాలా చేయును. నిజానికి అతడే చేయును. ఎవరు స్వర్గానికి వెళ్ళుతారు, ఎవరు నరకానికి వెళ్ళుతారు అనే విషయాన్ని ఈ ప్రపంచంలో ఎవరు కూడ నిర్ధారించలేరు. అందుకే అనుక్షణం అస్తాఘ్ఫార్ చేస్తుండాలి. తమ అంతిమ ఫలితము ఉత్తమముగా ఉండాలని దుఆ చేసుకోవాలి.

మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. మూడవ ప్రపంచ యుద్ధాన్ని ఎదుర్కొవడం కోసం హుజూర్ అన్వర్ ఎలాంటి జాగ్రతలు పాటిస్తున్నారు?. మేము ఎలాంటి ముందు జాగ్రతలను పాటించాలి?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమునిచ్చారు. “ మీరు నా జుమా ప్రసంగాలను వింటున్నారా?. నేను అనేక దేశాల గొప్ప గొప్ప నాయకులను ఉద్దేశించి ఇచ్చిన ప్రసంగాలు గలవు. వాటిలో నేను వారితో మనం ఎంతో వేగంగా మూడవ ప్రపంచ యుద్ధం వైపు పరుగెత్తుచున్నాము అని తెలిపాను. నేడు ప్రపంచీకులు కూడ ఇతర వర్గాలకు చెందిన వారు కూడ ఈ విషయాన్ని గూర్చి హెచ్చరిస్తున్నారు. (మిగితా భాగం తరువాత సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz